# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సేమా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 21, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -20- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## 'మిమ్మల్ని క్షమాపణలు ఎవరు అడిగారు?'

మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై సుప్రీం తీవ్ర ఆగ్రహం

క్షమాపణలు చెప్పామంటే దానికో అర్థం ఉండాలి

విచారణ నుంచి తప్పించుకోవడానికి మొసలి కన్నీరు కార్చొద్దు




2లో

కల్నల్ ఖురేషిపై చేసిన వ్యాఖ్యలకు విచారణ ఎదుర్కోవాల్సిందే

ముగ్గురు ఐపీఎస్ అధికారులతో సిట్ ఏర్పాటు చేయాలంటూ ఆదేశం

## భారత్ ధర్మసత్రం కాదు

140 కోట్ల జనాభాతో ఇప్పటికే సతమతం



2లో

దేశ బహిష్కరణను ఆపాలన్న శ్రీలంక జాతీయుడి పిటిషన్

తిరస్కరించిన సుప్రీంకోర్టు

నెల రోజుల్లో అక్రమ వలసదారులను గుర్తించండి: రాష్ట్రాలకు కేంద్రం సూచన

## ఆపరేషన్ సిందూర్‌లో టీ-72 యుద్ధ ట్యాంకుల కీలక పాత్ర!

ఆ రోజు ఏం జరిగిందో చెప్పిన ఆర్మీ అధికారి

ఎల్ఓసీ వెంబడి టీ-72 ట్యాంకులు, బీఎంపీ-2 వాహనాల మోహరింపు



చొరబాట్లకు ఉపయోగిస్తున్న పోస్టులను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడి

ఆయుధ సంపత్తిని పరిమితంగా ఉపయోగించినట్లు వెల్లడి

## ఆపరేషన్ సిందూర్ అంశంలో జైశంకర్‌పై రాహుల్ వ్యాఖ్యలు..

తీవ్రంగా స్పందించిన విదేశాంగ శాఖ



- ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ ఆరోపణల ఖండన
- దాడికి ముందే పాక్‌కు సమాచారం ఇవ్వలేదని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- జైశంకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందన్న కేంద్రం
- రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమన్న బీజేపీ, పీఐబీ
- ఆపరేషన్ మొదలయ్యాకే సమాచారం ఇచ్చామని వివరణ

ఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్' కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఆపరేషన్ ప్రారంభానికి ముందే పాకిస్థాన్‌తో పాటు ఇతర దేశాలకు సమాచారం అందించారని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చెప్పినట్లుగా కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రచారాన్ని కొట్టిపారేసింది. ఇది పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్‌ను మిగతా..2లో



## ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధం ఫోన్‌లో మాట్లాడుకున్న ట్రంప్, పుతిన్

మాస్కో: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దాదాపు 2 గంటలపైనే ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. ఇటీవలే టర్కీలో రెండు దేశాల మధ్య నేరుగా చర్చలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. "రష్యా ఒక శాంతి ఒప్పందం కోసం ఉక్రెయిన్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంది. అందుకు అమెరికా అధ్యక్షుడు మిగతా..2లో

## సీఎం చంద్రబాబు చొరవను ప్రశంసిస్తూ బిల్ గేట్స్ లేఖ

- సీఎం చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ లేఖ
- బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వ ఒప్పందం
- ఒప్పందం కోసం సీఎం చూపిన



చొరవకు బిల్ గేట్స్ ప్రశంస

- వ్యవసాయం, పేదలకు విద్య, ఆరోగ్యంపై ఒప్పందం
- సీఎం దూరదృష్టి అమోఘమన్న బిల్ గేట్స్
- పాలనలో టెక్నాలజీ వినియోగంపై సీఎం ఆసక్తికి అభినందన

## రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

- సీఎస్, డీజీపీలకు పవన్ కల్యాణ్ లేఖ
- తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్న పవన్
- రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరుల ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన
- దేశ భద్రత, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టీకరణ



అమరావతి: జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలీస్ శాఖ, పరిపాలనా శాఖలకు సూచించారు. ఈ మేరకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, రాష్ట్ర డీజీపీకి లేఖలు రాశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం వచ్చిందనీ, దీనిపై సంబంధిత శాఖలతో సమన్వయం అవసరమని చెప్పారు. విజయనగరంలో ఒక యువకుడికి ఐఎస్ తో సంబంధాలున్నాయని, పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల నిఘా వర్గాలు గుర్తించి అరెస్టు చేసిన క్రమంలో మన రాష్ట్ర పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల ఉనికిపై, అలాంటివారి కదలికలపైనా అన్ని జిల్లాల అధికారులు తక్షణం అప్రమత్తమై, ఎక్కడైనా ఉగ్ర నీడలు, మిగతా..2లో

## మరోసారి కాళేశ్వరం కమిషన్ విచారణ గడువు పొడిగింపు

హైదరాబాద్: తెలంగాణ సర్కార్ మరోసారి కాళేశ్వరం కమిషన్ విచారణ గడువును పొడిగించింది. ఈనెల 31వ తేదీతో కమిసన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో దానిని జూలై 31వ తేదీ వరకూ పొడిగిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజి కుంగిపోయిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల బ్యారేజీల్లో అవకతవకలపై ఉమ్మడి ఏపీ రిటైర్డ్ చీఫ్ జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును మరోసారి



పొడిగించింది. తొలుత ఈనెల(మే నెల)లోనే తుది రిపోర్ట్ ఇస్తామని కమిషన్ లీక్ ఇచ్చినప్పటికీ.. జూలై 31వ తేదీ వరకూ పొడిగించడంతో విచారణపై ఉత్కంఠ నెలకొంది. ప్రజాప్రతినిధులకు నోటీసులు ఇచ్చి విచారణ చేస్తారనే చర్చ నడుస్తోంది.



## కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు



2లో

## తెలంగాణలో 77 మంది డీఎస్పీల బదిలీలు

రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో పోలీసు అధికారుల బదిలీ

మొత్తం 77 మంది డీఎస్పీలు, ఏసీపీలకు స్థానచలనం

## రూ.12,600 కోట్లతో గిరిజన సంక్షేమ పనులు

- పహల్గామ్ ఘటన అనంతరం దేశవ్యాప్తంగా అదే చర్చ జరిగింది: రేవంత్ రెడ్డి
- నల్లమల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక
- నల్లమల రైతులకు ఉచితంగా సౌర విద్యుత్ పంపుసెట్లు
- పోడు భూములను సాగులోకి తెచ్చేందుకు చర్యలు
- అచ్చంపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



హైదరాబాద్: పహల్గామ్ ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ దేశవ్యాప్తంగా జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసిన ఘనతను గుర్తు చేశారు. 50 ఏళ్లు గడిచినా ఇందిరాగాంధీ పేరును ప్రజలు తలుచుకుంటున్నారంటే ఆమె పాలన ఎంత గొప్పదో అర్థమవుతుందన్నారు. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. నల్లమల ప్రాంత సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై 'నల్లమల డిక్లరేషన్'ను కూడా ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి, నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని ప్రకటించారు. ఒకప్పుడు వెనుకబాటుకు నిలయంగా ఉన్న నల్లమల ప్రాంతం నుంచి ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడటం గర్వకారణంగా ఉందని, తన గుండె ఉప్పొంగిపోతోందని ఆయన అన్నారు. తాను పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని సగర్వంగా చెప్పుకుంటానని, కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు నిర్మించాలన్నా ఒకప్పుడు పాలమూరు బిడ్డలనే పిలిచేవారని, వారు నిర్మించిన ప్రాజెక్టులే నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయని సీఎం గుర్తుచేశారు. నల్లమల ప్రాంత రైతులందరికీ ఉచితంగా సౌర విద్యుత్ పంపుసెట్లు అందిస్తామని, మిగతా..2లో

## నీళ్లు లేని ఫైరింజన్లు, మాస్కులు లేని సిబ్బంది

- చార్మినార్ గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన కేటీఆర్
- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ భద్రతపై లేదని విమర్శ
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్
- అగ్నిమాపక వ్యవస్థలో లోపాలున్నాయని, సమీక్షించాలని సూచన
- హోంమంత్రి హోదాలో సీఎం రావాలని, బాధితులకు భరోసా ఇవ్వాలన్న కేటీఆర్

హైదరాబాద్: గుల్జార్ హౌస్ లో అగ్నిప్రమాదం సంభవించిన ప్రదేశానికి ఫైరింజన్లు చేరుకున్నా వాటిలో నీళ్లు లేకపోవడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్ర



ప్రభుత్వం అందాల పోటీలపై చూపిస్తున్న శ్రద్ధను అగ్ని ప్రమాదాల నివారణపై కూడా చూపాలని సూచించారు. ఇలాంటి దుర్ఘటనల్లో ఇంకో ప్రాణం పోకుండా చూడాల్సిన మిగతా..2లో

## అందాల పోటీలకు రూ. 300 కోట్లు... పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?

కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పుష్కర స్నానం ఆచరించిన బండి సంజయ్



2లో

పుష్కరాల ఏర్పాట్లకు రూ.35 కోట్లు చాలా తక్కువని విమర్శ

యూపీలో కుంభమేళాను బీజేపీ ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు

## అందాల పోటీలకు రూ. 300 కోట్లు...
# పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?



హైదరాబాద్: పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో స్నానం చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం ఆచరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద పుష్కర పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 35 కోట్లు మాత్రమే విడుదల చేయడం ఏర్పాట్లకు ఏమాత్రం సరిపోదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు వస్తే, అక్కడి బీజేపీ ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించి ఘనంగా నిర్వహించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే, పుష్కరాలను కుంభమేళా తరహాలో కోట్లాది మంది భక్తులను తరలించి ఎంతో వైభవంగా నిర్వహించేవాళ్లమని ఆయన వ్యాఖ్యానించారు. "అందాల పోటీలకు రూ. 300 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు రూ.35 కోట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం?" అని ఆయన ప్రశ్నించారు. పుష్కరాలను కేవలం ఈ ప్రాంతానికే పరిమితం చేయడం సరైన పద్ధతి కాదని, వచ్చే పుష్కరాలకైనా ఎక్కువ బడ్జెట్ కేటాయించి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడంతో ఈ ప్రాంతానికి చెడ్డపేరు వచ్చిందని, కనీసం ఈ పుష్కరాల ద్వారానైనా మంచి పేరు రావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో 77 మంది డీఎస్పీల బదిలీలు

తెలంగాణ: రాష్ట్ర పోలీసు యంత్రాంగంలో సోమవారం భారీ మార్పులు చోటుచేసు కున్నాయి. డీజీపీ జితేందర్ కీలక ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 77 మంది డీఎస్పీ, ఏసీపీ స్థాయి అధికారులను బదిలీ చేశారు. ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా కొందరికి నూతన పోస్టింగులు కేటాయించగా, మరికొందరిని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. పోలీసు శాఖలో పరిపాలనా సౌలభ్యం కోసం చేపట్టిన ఈ బదిలీల్లో పలువురు కీలక అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించారు. జగిత్యాల సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్డీపీవో)గా ఎన్. వెంకటస్వామి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ విభాగం డీఎస్పీగా డి. రఘుచందర్‌కు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ నగరంలోని కీలక ప్రాంతాల్లో కూడా మార్పులు జరిగాయి. బాలానగర్ ఏసీపీగా పి. నరేశ్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా వి. శ్రీకాంత్ గౌడ్, మాదాపూర్ ఏసీపీగా సీహెచ్ శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపీగా సీహెచ్ శ్రీకాంత్‌లను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అదేవిధంగా, మేడ్చల్ ఏసీపీగా సీహెచ్ శంకర్ రెడ్డి, సంతోష్ నగర్ ఏసీపీగా సుఖ్‌దేవ్ సింగ్, మలక్‌పేట ఏసీపీగా సుబ్బరామిరెడ్డి, హుస్నాబాద్ ఏసీపీగా సదానందం, హైదరాబాద్ గాంధీనగర్ ఏసీపీగా ఏ. యాదగిరి బదిలీ అయ్యారు. కొంతమంది అధికారులను ప్రస్తుత స్థానాల నుంచి బదిలీ చేసి, డీజీపీ కార్యాలయంలో తక్షణమే రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. వీరిలో చిక్కడపల్లి ఏసీపీగా పనిచేస్తున్న ఎల్. రమేశ్ కుమార్, మేడ్చల్ ఏసీపీ బి. శ్రీనివాస్ రెడ్డి, సంతోష్‌నగర్ ఏసీపీ ఎండీ గౌస్, మలక్‌పేట ఏసీపీ జి. శ్యామ్ సుందర్, హుస్నాబాద్ ఏసీపీ వి. సతీశ్‌లు ఉన్నారు. ఈ బదిలీలు పోలీసు శాఖలో సాధారణ పరిపాలన ప్రక్రియలో భాగంగా జరిగినట్లు తెలుస్తోంది.

## ఆపరేషన్ సిందూర్‌లో టీ-72 యుద్ధ ట్యాంకుల కీలక పాత్ర!
## ఆ రోజు ఏం జరిగిందో చెప్పిన ఆర్మీ అధికారి

ఢిల్లీ: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన దారుణ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన "ఆపరేషన్ సిందూర్"లో టి-72 యుద్ధ ట్యాంకులు కీలక పాత్ర పోషించాయి. మే 7న జరిగిన ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని, వారి చొరబాటు మార్గాలను ధ్వంసం చేసినట్లు ఓ సీనియర్ ఆర్మీ అధికారి ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ చర్య వంద మందికి పైగా ఉగ్రవాదుల మృతికి దారితీసింది. భద్రతా కారణాల దృష్ట్యా పేరు వెల్లడించని ఓ కల్నల్ మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్‌కు ముందే టి-72 ట్యాంకులను, బిఎంపి-2 సాయుధ సిబ్బంది వాహనాలను నియంత్రణ రేఖ వెంబడి మోహరించినట్లు తెలిపారు. సైన్యం గుర్తించిన నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించడమే వీటి ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. "ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడే మార్గాలను ధ్వంసం చేయడం మా ప్రాథమిక లక్ష్యం. చొరబాట్లకు సహకరిస్తున్న శత్రు పోస్టులపై కూడా దాడి చేశాం. ఏయే పోస్టులను శత్రువులు చొరబాట్ల స్థావరాలుగా ఉపయోగిస్తున్నారో మాకు తెలుసు. పక్కా సమాచారంతోనే లక్ష్యాలను ఛేదించాం" అని ఆయన తెలిపారు. టి-72 ట్యాంకులు అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలవని, అయితే ఉద్రిక్తతలు మరింత పెరగకుండా ఉండేందుకు వీటిని చాలా పరిమితంగా ఉపయోగించినట్లు కల్నల్ పేర్కొన్నారు. "టి-72 ట్యాంకులకు 125 ఎంఎం గన్లు అమర్చి ఉంటాయి. మా వద్ద 4000 మీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగల క్షిపణులు ఉన్నాయి. కాల్పుల విరమణ ఉల్లంఘనలను ఎదుర్కోవడానికి మా ఆయుధ సంపత్తిలో చాలా తక్కువ భాగాన్ని మాత్రమే ఉపయోగించాం. 300 ఎంఎం గన్లు, 4000 మీటర్ల రేంజ్ క్షిపణులు శత్రువుపై విధ్వంసకర ప్రభావం చూపగలవు" అని ఆయన చెబుతూ, భారత్ చాలా సంయమనంతో వ్యవహరించిందని సూచించారు. ఎప్పుడు ఆదేశాలు వచ్చినా రంగంలోకి దిగేందుకు సైనికులు, ఆయుధ సంపత్తి సిద్ధంగా ఉన్నాయని కూడా ఆయన స్పష్టం చేశారు.

# 'మిమ్మల్ని క్షమాపణలు ఎవరు అడిగారు?'
## మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై సుప్రీం తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో కీలక భూమిక పోషించిన కల్నల్ ఖురేషీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరోజు(సోమవారం, మే 19) విచారణలో భాగంగా విజయ్ షా చెప్పిన క్షమాపణలపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. 'క్షమాపణలు ఏమిటి..?, అవి ఏ రకమైన క్షమాపణలు. క్షమాపణలు చెబుతున్నామంటే దానికి ఎంతో కొంత అర్థం ఉండాలి. ఇది విచారణ నుంచి బయటపడటానికి కార్చే మొసలి కన్నీరా?, మీకు ఎలాంటి క్షమాపణ ఉంది?, మిమ్మల్ని కోర్టు క్షమాపణలు చెప్పమని అడిగిందా?, మరి ఎందుకు క్షమాపణలు చెబుతున్నారు?, మీరు ఆ మహిళా అధికారిపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన తర్వాత మీరు నిజాయితీగా క్షమాపణలు కోరిన సందర్భం ఏమైనా ఉందా?, మరి ఇక్కడ ఎందుకు మాకు క్షమాపణలు చెబుతున్నారు?'అంటూ జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. అదే సమయంలో విజయ్ షాపై దర్యాప్తు చేపట్టేందుకు ముగ్గురు ఐపీఎస్ అధికారులతో కూడిన స్పెషల్ ఇన్వెస్టిగేటింగ్ టీమ్(సిట్) ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఆ సిట్ ను రేపటి(మంగళవారం) ఉదయానికల్లా ఏర్పాటు చేయాలంటూ ఆదేశాల్లో పేర్కొంది. ఒక మహిళా అధికారిని నియమించి మే 28 నాటికి నివేదిక సమర్పించాలని కోర్టు స్పష్టం చేసింది.

అసలేమిటీ వివాదం?

మంత్రి విజయ్ షా గత మంగళవారం(మే 13వ తేదీ)ఓ సాంస్కృతిక కార్యక్రమంలో ప్రసంగించారు. కల్నల్ సోఫియా ఖురేషీ ఉగ్రవాదుల సోదరి అనే అర్థం వచ్చేలా మాట్లాడారు. "జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు హిందువుల బట్టలు విప్పి, మతం నిర్ధారించుకొని కాల్చి చంపారు. ఉగ్రవాదుల బట్టలు మనం విప్పలేకపోయాం. కాబట్టి వారి మతానికి చెందిన ఒక సోదరిని(సోఫియా ఖురేషీ) పంపించాం. మా సోదరీమణులను ఉగ్రవాదులు వితంతవులుగా మార్చారు. అందుకే మీ మతంలోని ఒక సోదరి మిమ్మల్ని వివస్త్రలుగా మారుస్తుంది. పహల్గాం ఉగ్రవాద దాడి పట్ల ప్రతీకారం తీర్చుకోవడానికి ఉగ్రవాదుల సోదరిని పాకిస్తాన్‌పైకి పంపవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరూపించారు"అని విజయ్ షా పేర్కొన్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆయన వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీలకు అతీతంగా మాజీ సైనికాధికారులు కూడా ఖండించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# భారత్ ధర్మసత్రం కాదు
## 140 కోట్ల జనాభాతో ఇప్పటికే సతమతం

న్యూఢిల్లీ: ప్రపంచంలోని శరణార్థులకు ఆశ్రయం కల్పించడానికి భారత దేశం ధర్మసత్రం కాదని సుప్రీంకోర్టు సోమవారం వ్యాఖ్యానించింది. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంది. శ్రీలంకకు చెందిన తమిళ పౌరుడు దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ప్రకారం దోషి అని మద్రాస్ హైకోర్టు గతంలో తీర్పు చెప్పింది. ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది.

ఈ శిక్షా కాలం పూర్తయిన తర్వాత ఆయనను దేశం నుంచి బహిష్కరించాలని ఆదేశించింది. ఈ తీర్పును పిటిషనర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై సుప్రీంకోర్టు సోమవారం విచారించింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, పిటిషనర్ శిక్షా కాలం అనంతరం దాదాపు మూడేళ్ల నుంచి నిర్బంధంలో ఉన్నారని చెప్పారు. ఆయనను దేశం నుంచి పంపించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. వీసాపై భారత్‌లోకి వచ్చిన ఆయన తిరిగి శ్రీలంకకు వెళితే, ఆయనకు తీవ్రమైన ముప్పు ఎదురవుతుందని చెప్పారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, 'ఇక్కడ స్థిరపడటానికి మీకు ఉన్న హక్కు ఏమిటి?' అని ప్రశ్నించింది. న్యాయవాది బదులిస్తూ, పిటిషనర్ శరణార్థి అని, ఆయన భార్య, పిల్లలు ఇప్పటికే భారత్‌లో స్థిరపడ్డారని తెలిపారు. ధర్మాసనం బదులిస్తూ, పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధించారని, ఈ విషయంలో రాజ్యాంగంలోని అధికరణ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేసింది. అధికరణ 19 ప్రకారం భారత దేశంలో స్థిరపడే హక్కు కేవలం భారత పౌరులకు మాత్రమే ఉందని వివరించింది. శ్రీలంకకు వెళ్లడం పట్ల ఆందోళన ఉంటే వేరొక దేశానికి వెళ్లాలని చెప్పి, పిటిషన్‌ను తిరస్కరించింది.

## నెల రోజుల్లో అక్రమ వలసదారులను గుర్తించండి: రాష్ట్రాలకు కేంద్రం సూచన

దేశవ్యాప్తంగా అక్రమ వలసదారుల గుర్తింపు, నిర్బంధం, బహిష్కరణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. బంగ్లాదేశ్, మయన్మార్‌ల నుంచి అక్రమంగా భారత్‌లోకి వచ్చినవారిని గుర్తించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. అనుమానిత అక్రమ చొరబాటుదారుల గుర్తింపు పత్రాలను తనిఖీ చేసేందుకు లేదా దేశం నుంచి బహిష్కరించే ప్రక్రియను ప్రారంభించేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు 30 రోజుల గడువు ఇచ్చింది. దీని కోసం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు గల చట్టబద్ధ అధికారాలను వినియోగించాలని కేంద్ర హోం శాఖ ఆదేశించింది.

# రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

మొదటి పేజి తరువాయి



ఎక్కడైనా ఉగ్ర నీడలు, వారి జాడలు కనిపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల పరిధిలో ఈ తరహా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో సుదీర్ఘమైన సముద్ర తీరం ఉంది. కాబట్టి తీర ప్రాంత నిఘా, తీర ప్రాంత రక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం అని ఆ లేఖలో పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్ర దాడులు, తదనంతర పరిణామాలతో దేశ అంతర్గత భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకునే విషయంలో రాష్ట్రంలోని అక్రమ వలసదారులు, ఉగ్రవాద సానుభూతిపరులపై ఇప్పటి వరకూ ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని అనుసరించి మరింత లోతుగా విచారణ చేపట్టాలని కోరారు. గతంలో రాష్ట్రంలో ఏవైనా ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై పూర్తి స్థాయి అప్రమత్తత అవసరం అని.. ఉత్తరాంధ్ర, గోదావరి, మన్యం జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. స్లీపర్ సెల్స్, తీవ్రవాద సానుభూతిపరుల ఉనికిని గుర్తించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని పవన్ తన లేఖలో తెలిపారు. తన లేఖలో రోహింగ్యాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గుంటూరుతోపాటు ఇతర జిల్లాల్లోనూ రోహింగ్యాల ఉనికిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. వీరిలో కొందరికి రేషన్, ఆధార్, ఓటర్ కార్డులు ఉన్నాయనే సమాచారం వస్తోందని.. ఇది ఆందోళనకర పరిణామం అని తెలిపారు. ఈ క్రమంలో కొన్ని సూచనలు చేశారు. అనుమానితుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ మొదలైన గుర్తింపు పత్రాలు కలిగి ఉన్నారా? లేదా? అనుమానిత వ్యక్తులు ప్రభుత్వ శాఖల నుంచి ఐడీ కార్డులు, ధ్రువపత్రాలు పొంది ఉంటే వాటిని ఎలా పొందారు? వారికి ఆశ్రయం ఎవరు ఇచ్చారు? స్థానికంగా వారికి ఎవరు సౌకర్యాలు కల్పిస్తున్నారు? వారికి సహకరిస్తున్న వ్యక్తులు, సంస్థల గుర్తింపు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. జాతీయ భద్రత, ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంతాంశంగా పరిగణించి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నేళ్ళ కిందట గుంటూరు, గతేడాది రాయలసీమ ప్రాంతాల్లో ఎన్ఐఏ. దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకుందని... ఈ విషయాన్నీ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన పోలీసులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. దేశ భద్రత, రక్షణ అనేవి ఈ తరుణంలో అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని చెబుతూ... రాష్ట్ర పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలతోపాటు అంతర్గత భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తే కేంద్ర ప్రభుత్వ చర్యలకి రాష్ట్రం సహకారం తోడవుతుందన్నారు.

గతంలోనూ ప్రస్తావించిన పవన్ కల్యాణ్

కానాడలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అంశంపై గతేడాది నవంబర్ నెలలో పరిశీలనకు వెళ్ళిన సందర్భంలోనూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేశ అంతర్గత భద్రతను ప్రస్తావించారు. కాకినాడ జిల్లా రెవెన్యూ, పోలీస్, పోర్టు అధికారులతో మాట్లాడుతూ తీర ప్రాంతంలో నిఘా వ్యవస్థ సక్రమంగా లేని పక్షంలో అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తావించిన అంశాలపై కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ వెంటనే సానుకూలంగా స్పందించింది. అందుకు అనుగుణంగా కేంద్ర నిఘా వర్గాలు తక్షణమే చర్యలకు ఉపక్రమించాయి.

# నీళ్లు లేని ఫైరింజన్లు, మాస్కులు లేని సిబ్బంది

మొదటి పేజి తరువాయి



ప్రాణం పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలోని గుల్జార్‌హౌస్ లో జరిగిన ఘోర అగ్నిప్రమాద స్థలాన్ని కేటీఆర్ సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాజకీయాలు చేయడానికి నేను ఇక్కడికి రాలేదు. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడటంపై ప్రధానంగా దృష్టి సారించాలి" అని స్పష్టం చేశారు. కేవలం ఐదు లక్షల రూపాయల పరిహారం ప్రకటించి చేతులు దులుపుకోవడం సరికాదని, ప్రాణ నష్టం జరగకుండా చూడటమే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రే హోం శాఖను కూడా పర్యవేక్షిస్తున్నందున, ఆయన స్వయంగా ఇలాంటి ఘటనా స్థలాలకు వస్తే అధికారులు మరింత బాధ్యతాయుతంగా, చురుగ్గా పనిచేయడానికి ఆస్కారం ఉంటుంది" అని కేటీఆర్ సూచించారు. వేసవి కాలం ప్రారంభం కావడానికి ముందే అగ్నిమాపక శాఖ అధికారులతో ప్రభుత్వం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని ఆయన కోరారు. "అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ, వాటిలో నీళ్లు లేవని తెలిసింది. అలాగే, సిబ్బందికి సరైన రక్షణ మాస్కులు కూడా అందుబాటులో లేకపోవడం విచారకరం. ప్రమాద స్థలానికి వచ్చిన అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ కూడా లేకపోవడం అత్యంత దురదృష్టకరం" అంటూ కేటీఆర్ ప్రభుత్వ లోపాలను ప్రస్తావిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర చరిత్రలో ఇదే అత్యంత భారీ అగ్ని ప్రమాదమని పేర్కొన్న కేటీఆర్, "నిన్నటి రోజు అత్యంత దుర్భరమైనది. బాధితులు, మృతుల కుటుంబ సభ్యుల ఆవేదన వర్ణించడానికి కూడా మాటలు రావడం లేదు" అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుటుంబ సమేతంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు ముఖ్యమంత్రి గారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ముఖ్యమంత్రి గారు రాక సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహ గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, జూపల్లి కృష్ణారావు గారు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, కొండా సురేఖ గారు, పొన్నం ప్రభాకర్ గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, ధనసరి అనసూయ సీతక్క గారు, లోక్‌సభ సభ్యులు మల్లు రవి గారు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చొరవను ప్రశంసిస్తూ బిల్ గేట్స్ లేఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుడు బిల్ గేట్స్ లేఖ రాశారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఇండియాతో కీలక ఒప్పందం చేసుకోవడంలో సీఎం చంద్రబాబు చూపిన చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో పలు రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని బిల్ గేట్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఇండియా విభాగంతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవలే ఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటన విజయవంతం కావడం, కీలక ఒప్పందాలు కుదరడం పట్ల బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేకంగా లేఖ రాసి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి, రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకోవడం చంద్రబాబు విజన్ కు నిదర్శనమని బిల్ గేట్స్ తన లేఖలో కొనియాడారు. పరిపాలనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించి, వాటి ద్వారా ప్రభుత్వ సేవలను మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఆసక్తి చూపుతున్నారని బిల్ గేట్స్ ప్రస్తావించారు. గేట్స్ ఫౌండేషన్‌తో కుదిరిన ఈ ఒప్పందం ద్వారా ఎంపిక చేసుకున్న రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన పురోగతి సాధిస్తుందన్న పూర్తి విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫౌండేషన్ నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని కూడా బిల్ గేట్స్ హామీ ఇచ్చారు.

## ఆపరేషన్ సిందూర్ అంశంలో జైశంకర్‌పై రాహుల్ వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన విదేశాంగ శాఖ

మొదటి పేజి తరువాయి



ఇది పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన తొలి దశలోనే, అంటే ఆపరేషన్ మొదలైన తర్వాత, పాకిస్థాన్‌తో పాటు ఇతర సంబంధిత దేశాలకు సమాచారం అందించినట్లు కేంద్రమంత్రి జైశంకర్ తెలిపారని విదేశాంగ శాఖ వివరించింది. అయితే, దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లిందని, దీనివల్ల పాకిస్థాన్ అప్రమత్తమైందని కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ ఆరోపించడం పూర్తిగా నిరాధారమని పేర్కొంది. జైశంకర్‌పై రాహుల్ గాంధీ చేస్తున్నవి అసత్య ఆరోపణలని తెలిపింది. బీజేపీ కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టింది. కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తోందని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చేసిన ప్రకటనను బీజేపీ ఈ సందర్భంగా గుర్తు చేసింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా, భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం హెచ్చరించినట్లు లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నారని బీజేపీ తెలిపింది. కేంద్రమంత్రి జైశంకర్ విదేశాల్లో ఉన్న సమయంలో ఆయనపై కాంగ్రెస్ ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని బీజేపీ మండిపడింది. మరోవైపు, పీఐబీ సైతం కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి జైశంకర్ ఆపరేషన్‌కు ముందు సమాచారం ఇచ్చినట్లు ఎక్కడా ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని, పాకిస్థాన్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు జైశంకర్ పేర్కొన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా చేయడం వల్ల పాకిస్థాన్ ముందుగానే అప్రమత్తమయ్యిందని ఆయన ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం గట్టిగా ఖండించింది.

## ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధం
# ఫోన్‌లో మాట్లాడుకున్న ట్రంప్, పుతిన్

మొదటి పేజి తరువాయి



"రష్యా ఒక శాంతి ఒప్పందం కోసం ఉక్రెయిన్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంది. అందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో అంగీకరించాము. అయితే శాంతి స్థాపనకు సంబంధించి పలు నియమాలు ఉన్నాయి. అందులో ఈ ఒప్పందం ఎప్పటికి జరగవచ్చో వంటి అంశాలు సైతం ఉన్నాయి" అని రిపోర్టర్లతో పుతిన్ పేర్కొన్నారు. శాంతి స్థాపన పురోగతికి కాల్పుల విరమణ ఒప్పందం నిబంధనలు సైతం నిర్ణయించాల్సి ఉంటుందని పుతిన్ తెలిపారు. అందులో దాని వ్యవధి ఉంటుందన్నారు. మరోవైపు ఉక్రెయిన్, దాని మిత్రదేశాలు తక్షణమే 30 రోజుల పాటు కాల్పులు విరమణ చేయాలని రష్యాను కోరాయి. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలు ప్రారంభానికి మద్దతు ఇచ్చినందుకు ట్రంప్‌నకు పుతిన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. శాంతి స్థాపన పురోగతికి పలు సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ రష్యా నిబద్ధతను ట్రంప్ అంగీకరించినట్లు పుతిన్ తెలిపారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య చర్చలు సరైన దిశలోనే సాగుతున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే శాంతి స్థాపన అనేది సంఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించడంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇరుదేశాల్లో శాంతి కోసం ఉత్తమమైన మార్గాలను వెతకడం ప్రస్తుతం ముఖ్యమని పేర్కొన్నారు. ఈ ఫోన్ కాల్ అనంతరం ట్రంప్ స్పందించారు. రష్యా, ఉక్రెయిన్‌లు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా అధ్యక్షుడితో ఫోన్ కాల్ అద్భుతంగా సాగినట్లు తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పంద అంశం పురోగతిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, యూరోపియన్ నేతలతో ట్రంప్ మాట్లాడారు. ఈమేరకు సోషల్ మీడియాలో అమెరికా అధ్యక్షుడు పోస్టు చేశారు. 'రెండు దేశాల మధ్యే కాల్పుల విరమణ ఒప్పందం చర్చలు జరగాలి. వారికి ఈ చర్చలు గురించి పూర్తిగా తెలుసు" అని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు పుతిన్ నిజాయతీని యురోపియన్ నేతలు అనుమానిస్తున్నారు. ఉక్రెయిన్‌కు సంబంధించి బలవంతమైన శాంతి ఒప్పందం కోసం ట్రంప్ ప్రయత్నించవచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉక్రెయిన్, రష్యా మధ్య మూడేళ్లుగా ఈ యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యతో ఇది ప్రారంభమైంది. ఇరువైపుల వేల మంది మరణించారు. ఊహించని రీతిలో ఆస్తినష్టం జరిగింది. ఉక్రెయిన్‌లోని పలు నగరాలు నామరూపాల్లేకుండా తయారయ్యాయి.

# రూ.12,600 కోట్లతో గిరిజన సంక్షేమ పనులు

మొదటి పేజి తరువాయి



నల్లమల ప్రాంత రైతులందరికీ ఉచితంగా సౌర విద్యుత్ పంపుసెట్లు అందిస్తామని, వంద రోజుల్లోగా సోలార్ విద్యుత్ మోటార్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. శిల్పారామం వద్ద మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు, దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా స్టాళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వారి ఆనందంలో పాలుపంచుకున్నానని, నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్నబియ్యం అందుతోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఇప్పటివరకు తమ ప్రభుత్వం రూ.60 వేల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, అందరికీ భూములు పంచి ఆత్మగౌరవం నింపాలన్నదే తమ పార్టీ సిద్ధాంతమని ఉద్ఘాటించారు. అనంతరం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "తెలంగాణను దేశానికే ఆదర్శంగా, నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని పదిహేడు నెలల్లో నిరూపించాం. ఇది సరిపోదు. ఇంకా ఎంతో ముందుకు వెళ్లాలి. అందుకు ప్రజలందరూ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. డిక్లరేషన్‌లో ప్రకటించిన అంశాలను అమలు చేసి చూపిస్తాం. ప్రతి రైతుకు సోలార్ పంపుసెట్టు ఇవ్వడం ద్వారా విద్యుత్ అవసరం లేకుండా స్వయంగా ఆదాయాన్ని పెంచుకోవడానికి అచ్చంపేటలో చేసిన తరహాలో తెలంగాణ రాష్ట్రంలో చేయడానికి ప్రణాళికలు రూపొందించాలి. నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రత్యేకమైన ప్రణాళికలు రచించాలి. ప్రభుత్వం అవసరమైన నిధులు విడుదల చేస్తుంది. ఈ ప్రాంతానికి సాగునీరు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. పోడు భూములకు హక్కులు కల్పించి పంట భూములుగా మార్చి గిరిజనులను ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని, ఈ రాష్ట్రానికి దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యతను స్థానిక రైతులు, గిరిజనులు ఇక్కడికి విచ్చేసిన వేలాది మంది రైతులు బాధ్యతగా తీసుకోండి. ప్రపంచానికే అచ్చంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం ఈ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, కళాశాల వంటి పనులకు అధికారులు ప్రణాళికలు రూపొందించిన తర్వాత వాటిపై అవసరమైన నిర్ణయాలు తీసుకుంటా. ఈ ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. రుణమాఫీ, బోనస్, రైతు భరోసా, ఉచిత విద్యుత్, 200 యూనిట్ల లోపు గృహ వినియోగంలో ఉచిత విద్యుత్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టడమే కాకుండా సన్న బియ్యం అందిస్తున్నాం..." అని ముఖ్యమంత్రి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రిమండలి సభ్యులు, పలువురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టీడీపీ మహానాడుకు తరలి రండి.. మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు విజయోత్సవానికై కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు నియోజకవర్గస్థాయిలో మహానాడు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఈనెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో మహానాడు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు, నాయకులకు, కార్యకర్తలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పేందుకు మహానాడు దోహద పడుతుందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న 2014-19 మధ్యకాలంలో, మహానాడులు నిర్వహించి, పార్టీ వ్యూహాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేమన్నారు. 2019 తర్వాత ఎన్నికల్లో పార్టీ ఓటమి, కరోనా వంటి కారణాలతో మహానాడు కార్యక్రమాలు నిలిచిపోయాయని గుర్తు చేశారు. అప్పటి అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నేపథ్యంలో పార్టీ శ్రేణులలో ధైర్య సాహసాలు నింపేందుకు 2022 మే 27, 28 తేదీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులోను, 2023 లో రాజమహేంద్రవరం లోను మహానాడు కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించామని గుర్తు చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రతి నియోజకవర్గ స్థాయిలో మహానాడు నిర్వహణ ద్వారా, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన వ్యూహాలను సమీక్షించేందుకు మంచి వేదికగా మహానాడు నిలుస్తుందనీ చెప్పారు. రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు వివిధ హెూదాలలో పనిచేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహానాడు సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## దళిత స్మశాన వాటికకు భూమి హక్కులు కల్పించాలి



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : మండలంలోని పిరాట్లంక దళితుల శ్మశాన వాటిక స్థలానికి శాశ్వత హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ రికార్డులలో నమోదు చెయ్యాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా నాయకులు దోవ రమేష్ రాంజీ కోరారు. ఈ మేరకు స్పందనలో జిల్లా కలెక్టర్ వెంకట మురళికి గ్రామస్తులతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె మండలం పిరాట్లంక గ్రామానికి చెందిన ఎస్సీ మాలలు సుమారు 40 సంవత్సరాలుగా స్మశాన స్థలాన్ని ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. చోడాయపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబరు 269 -1 ఏ రూ.లో య.1-60 ట్లు భూమిని మాలలకు, య.1-15 సెంట్లు భూమిని ఇతర కులాలకు హిందూ స్మశాన వాటిక నిమిత్తం 1996 లో అప్పటి మండల రెవెన్యూ అధికారి రామకృష్ణారెడ్డి కేటాయించారని చెప్పారు. అప్పటినుండి సదరు స్మశాన వాటికలోనే గ్రామస్తులను ఖననం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మాల కులస్తుల స్వాధీనంలో గల స్మశాన భూమి మట్టిని ఆరు సంవత్సరాల క్రితం ఉన్నత వర్గాలకు చెందినవారు. దౌర్జన్యంగా త్రవ్వి హిందూ స్మశాన వాటికకు మెరక తోలుకొని కొంత భాగం వరకు చెరువును చేశారని తెలిపారు. దళితుల స్మశాన భూమిని ఎందుకు తవ్వేస్తున్నారని ప్రశ్నించిన దళితులతో ఈ భూమి అంతా మా హిందూ స్మశానా స్థలమని, ఎస్సీలకు సంబంధం లేదని భూమి వద్దకు వస్తే మీ అంతు చూస్తాను హెచ్చరికలు చేసినట్లు తెలిపారు. రేపల్లె ఆర్డీవో కు పిరాట్లంక గ్రామ పెద్దలు ఫిర్యాదు చేయగా హిందూ స్మశాన వాటికకు కేటాయించిన భూమి ప్రభుత్వ రికార్డులు యందు నమోదు అయి ఉన్నదని, దళితులకు కేటాయించిన స్మశాన భూమి రికార్డులకు ఎక్కలేదని చెప్పారని తెలిపారు. ఈ విషయాన్ని విచారించి ఉన్నత అధికారులకు తెలియజేస్తామని చెప్పారని తెలిపారు. అయితే ఈ లోపు గ్రామానికి చెందిన వారు ఎవరైనా మరణిస్తే స్మశానంలో ఖననం చేయటానికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఉన్నత వర్గాలకు చెందిన పెత్తందారులు అధికార పార్టీ అండదండలతో దళితుల స్వాధీనంలో ఉన్న స్మశాన వాటికను ఆక్రమించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. స్పందించిన కలెక్టర్ దళితుల స్మశాన భూమికి సంబంధించిన వివాదాన్ని బరితెతన పరిష్కరించి తగు చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ఆదేశించారు. కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



రెపల్లి ( జనం రిపోర్టర్ ) : శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తీరప్రాంతంలో ఉన్నటువంటి ఈ దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ శ్రీవారి భక్తులకు అందుబాటులో ఉండటం సంతోషకరమన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఆలే కమిటీ చైర్మన్ జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఆలయానికి త్రీఫేస్ లేకపోవడంతో చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మీరు సహకరించి ఆలయానికి త్రీఫేస్ కరెంటు ఇప్పించవలసిందిగా తీర ప్రాంత ప్రజలకు వివాహాలు చేసుకుంటున్న సమయంలో విద్యుత్ పవర్ చాలకపోవటంతో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

## పెనుమూడి చెక్ పోస్ట్ ఎదుట
## 50 అడుగుల బుద్ధ విగ్రహము తో కూడిన పార్కును నిర్మించాలి




రేపల్లె ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా రేపల్లె మండలం పెనుమూడి గ్రామంలో నాలుగు రహదారుల కూడలి ప్రాంతంలో ఉన్న చెక్ పోస్ట్ ఎదుట జాతీయ రహదారి ప్రక్కన పాత ఆర్ అండ్ బి రోడ్డుకు మధ్యలో ఉన్నటువంటి 40 సెంట్లు లోతట్టు ప్రాంతాన్ని మెరక చేసి అక్కడ 50 అడుగుల గౌతమ బుద్ధుని విగ్రహము తో కూడిన పార్కును ఏర్పాటు చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పర్రే కోటయ్య రేపల్లె అసెంబ్లీ ఇన్చార్జి బుద్ధిష్ట్ దోవా రమేష్ రాంజీ లు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ జి వెంకట మురళికి వినతి పత్రాన్ని అందజేశారు. పెనుమూడి - పులిగడ్డ వారధికి అభిముఖంగా ఆ ప్రాంతంలో బుద్ధిని విగ్రహాన్ని నెలకొల్పి పార్కు నిర్మాణం జరిపితే రేపల్లె నియోజకవర్గంలో పెనుమూడి పర్యాటక ప్రదేశం గా మారుతుందని, బాపట్ల కృష్ణా జిల్లాలకు అనుసంధానంగా కృష్ణా నదిపై ఉన్నటువంటి పెనుమూడి పులిగడ్డ వారధికి ఈ విగ్రహం మరింత శోభనీయతను తీసుకొస్తుందని కలెక్టర్ కు వివరించారు.అర్జీని పరిశీలించినటువంటి కలెక్టర్ రేపల్లె ఆర్డిఓ జిల్లా పర్యాటక శాఖ అధికారులు పెనుమూడి లో సదరు స్థలాన్ని పరిశీలించి రిపోర్టును అందజేయాలని ఆదేశించినట్లు తెలియజేశారు...

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం పాత బస్టాండ్ లో సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి జిఎస్ గోపి, మండల నాయకులు బి. వెంకటేష్, ఎస్. అజయ్ సుందరయ్యే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్పుచ్చలపల్లి సుందరయ్య (1913 1985) ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. సుందరయ్య నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు. ఒక మహాసభ సందర్భంగా సభా ప్రాంగణంలో మలవిసర్జన చేస్తున్న వ్యక్తులను ఇది తగదని తెలిపిన వినకపోవడంతో తానే స్వయంగా చేతులతో ఎత్తి మలవిసర్జన దూరంగా పడవేసిన మహెూన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు.పుచ్చలపల్లి సుందరయ్య, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఇతనికు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఇతనిని "కమ్యూనిస్టు గాంధీ" అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు. తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారురాజకీయాలు, కమ్యూనిస్టు ఉద్యమం.గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడై, సుందరయ్య 1930లో తన 17వ యేట ఉన్నత పాఠశాల రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహం లోను, సహాయ నిరాకరణోద్యమం లోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించాడు. అతనిని నిజామాబాద్, బోర్స్టల్ స్కూలులో ఉంచారు. ఆ సమయంలో అతనికి కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది. విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశాడు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. కామ్రేడ్ సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ బుచ్చన్న మండల నాయకులు బి విష్ణు రవి తిరుమలి శ్రీను మల్లేష్ భక్తారాజ్ కురుమన్న షారుక్ ఆసిఫ్ జాంగిర్ అంజి అశోక్ వెంకటేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పుత్తలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : సీపీఎం అగ్రనేత,దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాత, కామ్రేడ్ పుచ్చలపల్లి. సుందరయ్య గారి 40వ వర్ధంతి సభలి రేపల్లె సీపీఎం కార్యాలయంలో పుట్టగుంట.ఆదినారాయణ గారి కుటుంబ సభ్యులు సౌజన్యంతో జరిగినా సుందరయ్య గారి 40వర్ధంతి సభలో సుందరయ్య గారి చిత్రపటానికి సీపీఎం సీనియర్ నాయకులు జి.దానియేలు గారు పూలమాల వేసి నివ్వాలర్పించారు.ఆనతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతగా ఆంధ్రరాష్ట్ర శాసనసభ నేతగా,పార్లమెంట్ నేతగా ప్రజాసమస్యలపై స్పష్టమైన అవగాహనతో ఉండి రాజకీయాలలో ప్రజా ప్రతినిదిగా సమస్యలుపై పూర్తి అవగాహన కలిగినా నేత,స్వాతంత్ర సమరయోధుడిగా పోరాటాలో ముందుండి నడిచారు,నేడు దేశరాజకీయాల్లో నిస్వార్ధంగా ప్రజా సంక్షేమమే ముఖ్యం అనుకునే సుందరయ్య గారి లాంటి నాయకులు కను మరుగుయ్యారు,కార్పొరేట్ రాజకీయ వేత్తలు,డబ్బు సంపాదన లక్ష్యంగా, నేరస్తులుగా ఉన్నా వాళ్ళు రాజకీయాల్లోకి రావటం సిగ్గుచేటు అన్నారు.సంపన్న కుటుంబంలో జన్మించినా సుందరయ్య గారు ప్రజలందరి సమానత్వం కోసం కులసమస్యమీద,అంటరానితనంపై దళితులతో సంపక్తి బోజనాలు ఏర్పాటు చేయడం,ప్రజాప్రతినిధిగా సైకిల్ మీద పార్లమెంటుకి వెళ్ళినా నిరాడంబరంగా జీవించినా మహెూన్నతవ్యక్తి సుందరయ్యగారు అన్నారు.వ్యవసాయ కార్మికుల సమస్యల మీద నిర్దిష్టమైన అవగాహనతో సంఘాలు ఏర్పాటు, సమస్యలు పరిష్కారం కోసం కృషిచేశారు,కార్మికులు,రైతాంగం,ప్రజా సమస్యలపై సుందరయ్య గారిని ఆదర్శంగా తీసుకుని సీపీఎం ప్రజా సమస్యలు పోరాటంలో ముందంజలో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,ప్రజా సంఘాలు నేతలు వై.కిషోర్,కె.అశ్విరాథం,కె.సాయిప్రసాద్,కెవి. లక్ష్మణరావు,ఎం.వెంకటేశ్వరరావు,కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు...

## ఆదర్శనేత అధ్యయనశీలి కామ్రేడ్ సుందరయ్య. సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ఎల్బీనగర్, మే 19 : ( జనం రిపోర్టర్ ) : ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో సాగర్ రింగ్ సాగర్ రింగ్ రోడ్ చౌరస్తాలో సిపిఎం పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ... ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత సమాజ గమనాన్ని నిరంతరం అధ్యయనం చేసి ప్రజలలో పోరాట పటిమను పెంచిన అధ్యయన శీలి కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్ పాల్గొని పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఎం చంద్రమోహన్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన యోధుడు కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు చట్టబద్ధ పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహెూన్నత నేత కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా నిలిపారన్నారు. అగ్రకులంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు సమాజంలో వస్తున్న మార్పులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహెూన్నత నేత సుందరయ్య స్ఫూర్తితో ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పెత్తుల రవీందర్ %జూవీ% ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ సభ్యులు పొట్టే పాకు రామస్వామి బి దుర్గారావు మంతాని యాదయ్య .గడ్డం రవీందర్ బి కాశయ్య. సభ్యులు లక్ష్మయ్య రాధమ్మ. గంగమ్మ.ఎల్లమ్మ పోలేని చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. పత్రిక మిత్రులకు వందనాలతో మీ ఆలేటి ఎల్లయ్య ఎల్బీనగర్ సిపిఎం పార్టీ సర్కిల్ కార్యదర్శి

## నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు




సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ఎల్బీనగర్, మే 19 : ( జనం రిపోర్టర్ ) : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఏర్పరచుకున్న సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని ఆహ్వానించిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు.ఈ సందర్భంగా కాలనీలో పార్క్ అభివృద్ధి, వీధి దీపాలు, వాటర్ బోర్ మరియు రోడ్ల నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ ని కమిటీ సభ్యులు కోరడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ కాలనీలో త్వరలోనే ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు సాంబశివరావు, కాలనీ మాజీ అధ్యక్షులు కూర్మా రావు, ఎలక్షన్ ఆఫీసర్ బాబురావు, రిటర్నింగ్ ఎలక్షన్ ఆఫీసర్ శివాజీ, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, ట్రెజరర్ రవికుమార్, కల్చరల్ సెక్రటరీ హరీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సూర్యనారాయణ, స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీధర్ కుమార్, కార్యవర్గ సభ్యులు రవికుమార్, నరసింహారెడ్డి, %చీ.నా.=% మూర్తి, ఆర గోపాల్, సీతారామశాస్త్రి, సుధీర్ కుమార్ మరియు పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, నాయకులు శ్రీధర్ రావు, విష్ణువర్ధన్ రెడ్డి, జైపాల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పుత్తలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు




రేపల్లె ( జనం రిపోర్టర్ ) : సీపీఎం అగ్రనేత,దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాత, కామ్రేడ్ పుచ్చలపల్లి. సుందరయ్య గారి 40వ వర్ధంతి సభలి రేపల్లె సీపీఎం కార్యాలయంలో పుట్టగుంట.ఆదినారాయణ గారి కుటుంబ సభ్యులు సౌజన్యంతో జరిగినా సుందరయ్య గారి 40వర్ధంతి సభలో సుందరయ్య గారి చిత్రపటానికి సీపీఎం సీనియర్ నాయకులు జి.దానియేలు గారు పూలమాల వేసి నివ్వాలర్పించారు.ఆనతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతగా ఆంధ్రరాష్ట్ర శాసనసభ నేతగా,పార్లమెంట్ నేతగా ప్రజాసమస్యలపై స్పష్టమైన అవగాహనతో ఉండి రాజకీయాలలో ప్రజా ప్రతినిదిగా సమస్యలుపై పూర్తి అవగాహన కలిగినా నేత,స్వాతంత్ర సమరయోధుడిగా పోరాటాలో ముందుండి నడిచారు,నేడు దేశరాజకీయాల్లో నిస్వార్ధంగా ప్రజా సంక్షేమమే ముఖ్యం అనుకునే సుందరయ్య గారి లాంటి నాయకులు కను మరుగుయ్యారు,కార్పొరేట్ రాజకీయ వేత్తలు,డబ్బు సంపాదన లక్ష్యంగా, నేరస్తులుగా ఉన్నా వాళ్ళు రాజకీయాల్లోకి రావటం సిగ్గుచేటు అన్నారు.సంపన్న కుటుంబంలో జన్మించినా సుందరయ్య గారు ప్రజలందరి సమానత్వం కోసం కులసమస్యమీద,అంటరానితనంపై దళితులతో సంపక్తి బోజనాలు ఏర్పాటు చేయడం,ప్రజాప్రతినిధిగా సైకిల్ మీద పార్లమెంటుకి వెళ్ళినా నిరాడంబరంగా జీవించినా మహెూన్నతవ్యక్తి సుందరయ్యగారు అన్నారు.వ్యవసాయ కార్మికుల సమస్యల మీద నిర్దిష్టమైన అవగాహనతో సంఘాలు ఏర్పాటు, సమస్యలు పరిష్కారం కోసం కృషిచేశారు,కార్మికులు,రైతాంగం,ప్రజా సమస్యలపై సుందరయ్య గారిని ఆదర్శంగా తీసుకుని సీపీఎం ప్రజా సమస్యలు పోరాటంలో ముందంజలో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,ప్రజా సంఘాలు నేతలు వై.కిషోర్,కె.అశ్విరాథం,కె.సాయిప్రసాద్,కెవి. లక్ష్మణరావు,ఎం.వెంకటేశ్వరరావు,కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు...

## అయోమయంలో గ్రామ రెవెన్యూ అధికారులు




నార్పల ( జనం రిపోర్టర్ ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులను క్లస్టర్ విధానం ద్వారా రేషన్ అలైజేషన్ పేరుతో గ్రామ వార్డు సచివాలయాల సెక్రటరీ ఆదివారం రోజున (18.05.25) జీవో నెంబర్ 4 విడుదల చేసి కొన్ని మార్గదర్శకాలను తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ వార్డు సచివాలయాలను జనాభా ప్రాతిపదికన క్లస్టర్ విధానం తీసుకొచ్చి రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్ గా నిర్ణయిస్తూ, ఒక సచివాలయానికి ఒక విఆర్ఓ ని, మరొక సచివాలయానికి సర్వేర్ లో కేటాయిస్తూ ఆదేశాలను జారీ చేశారు. అందుకు నిరసనగా మండల వ్యాప్త గ్రామ రెవెన్యూ అధికారులు మండల తహసిల్దార్ కే అరుణ కుమారికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రేషనైలేజేషన్ ద్వారా సుమారు 7500 మంది గ్రామ రెవెన్యూ అధికారులను ఏ శాఖలో ఎలా సర్దుబాటు చేస్తారు? ఏ ప్రాతిపదికన పనిచేస్తున్న సచివాలయాలలో వీఆర్వోలను చూపించకుండా సర్వేయర్లను చూపించడానికి కారణం ఏమిటో కూడా చెప్పకుండా ఇలా నిర్ణయం తీసుకోవడం వల్ల తామంతా తీవ్ర ఆందోళనలో ఉన్నామని వీఆర్వోలు తెలిపారు. తాము మొదటి నుండి ఈ రేషనలైజేషన్ ప్రక్రియలో క్లస్టర్ విధానంలో జరుగుతున్న లోపాలను మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రెవిన్యూ ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్లామని, అలాగే గ్రామ వార్డు సచివాలయాల మంత్రికి, చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రామ రెవిన్యూ తహసిల్దార్ కి, రెవిన్యూ డిపార్ట్మెంట్ కి సంబంధం లేకుండా గ్రామ వార్డు సచివాలయాల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో అర్బన్ లో మునిసిపల్ కమిషనర్ చేసిన క్లస్టర్ విధానంలో అనేక లోపాలు ఉన్నాయని అన్ని స్థాయిలలో ఉన్న అధికారులందరికీ తెలిపినామని పేర్కొన్నారు. ఈ క్లస్టర్ విధానం వల్ల రెండు సచివాలయాలకు కలిపి ఒక వీఆర్వోను నియమించడం వల్ల ఒక ప్రక్కన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి ఓ ఎల్ ఆర్ సర్వే, రెవిన్యూ సదస్సులు, గ్రామసభలు, పి జి ఆర్ ఎస్ మరియు ఇతర రోజు వారి రెవిన్యూ విధులు చేయడం చాలా కష్టతరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైనటువంటి విధులను నిర్వర్తిస్తే వీఆర్వోలు అనారోగ్యానికి గురై గుండెపోటుతో మరణించే అవకాశాలు మెండుగా ఉంటాయని తెలుపుతూ, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 4 పై పునరాలోచించి ఒక సచివాలయానికి ఒక విఆర్ఓ ను ఉండేలా నిర్ణయం తీసుకోవాలని లేనియెడల 2019 కి ముందు వరకు వున్న న్యూ క్లస్టర్ విధానంలో ఒక రెవిన్యూ విలేజ్ కి ఒక విఆర్ఓ ఉండే విధంగా అయినా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళమని కోరామన్నారు. గత ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థలో రెవిన్యూ కి సంబంధం లేదని, గ్రామ రెవెన్యూ అధికారులను గ్రామ వార్డు సచివాలయాల జీవో నంబర్ 4 నుండి మినహాయించేలా చర్యలు తీసుకొనేలా తహసిల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ద్వారా తెలపాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పెద్దన్న, జెవి వెంకటేశ్వరరావు, రామాంజనేయులు, నిరంజన్ రావు, రవి, చంద్ర, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మే 19 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారంనిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు.ప్రజావాణిలో (119) దరఖాస్తులు రాగా రెవిన్యూ సమస్యలతో పాటు హౌసింగ్, డిపిఓ, ఇర్రిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, పశు సంవర్ధక, డీఆర్ డిఓ(పెన్షన్), పోలీస్ శాఖలకు చెందిన అర్జీలు ఉన్నాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మొత్తం ఎనిమిదో జిల్లా నమోదు



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె, నందుసోమవారం రెవిన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించుట జరిగినది సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు. ఆర్డీవో తెలియజేస్తూ1. చుండూరు మండలం ఎడ్లపల్లి గ్రామంలో లింగినేని కృష్ణమూర్తి అను వారు వారికి గల భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. రేపల్లె మండలం సింగుపాలెం గ్రామమునకు చెందిన యార్లగడ్డ రుక్మిణమ్మ , యార్లగడ్డ చంద్రశేఖర రావు, యార్లగడ్డ మధుసూదన్ రావు అనువారు వారికి గల భూములను ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ 3 అర్జీలు 3. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామంలో కు చెందిన బుస్సా గోవిందా అను వారు తన భూమి కి సర్వే చేయుట జరిగినదని సదరు సర్వే సర్టిఫికేట్ ను మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. రేపల్లె మండలం పెనుమూడి గ్రామకాపరస్తులైన అవినిగడ్డ గంగాధర్ అనువారు వారికి మూడు సెంట్లు ఇంటిని వేసిన స్థలము కలదని సదరు స్థలము ముందు గవర్నమెంట్ స్థలము కలదని సదరు గవర్నమెంట్ స్థలము ఆక్రమణకు గురికాబడినదని సదర ఆక్రమణలను తొలగించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 5. రేపల్లె మున్సిపాలిటీ 14వ వార్డు గ్రామ కాపరస్తులైన పిల్లి రాజేంద్రప్రసాద్ మరియు పిల్లి వెంకటకృష్ణ అనువారు వరకు రేపల్లె మున్సిపాలిటీ నందు ఆరు సెంట్లు ఇంటిని వేసిన స్థలము కలదని సదరస్తాలము చెందిన సర్వేనెంబర్ ఎండోమెంట్ ల్యాండ్ నందు నమోదు కాబడినదని సదరు సర్వే నెంబర్ను ఎండోమెంట్ రిజిస్టర్ నందు తొలగించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 6. కొల్లూరు మండలం పోతార్లంక గ్రామ కాపరుస్తులైన నాదెండ్ల అరుణకుమారి అనువారు వారికి య 1. 10 సెంట్లు భూమి కలగని సర్వే చేయగా మూడున్నర సెంట్లు తగ్గినదని సదరు మూడున్నర సెంట్లు చూపించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం ఎనిమిది అర్జీలు వచ్చినవని తెలియపరచినారు.

## టాప్పర్మెంట్ ప్రైమ్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి
## ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎంఇఓ కి వినతి.




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సహాయకార్యదర్శి కాసరబోయినా రవితేజ మాట్లాడుతూ. హనుమకొండ మండలం కేంద్రంలో పలివేల్పుల, భీమారం వద్ద ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి టాప్పర్మెంట్ ప్రైమ్ స్కూల్.కి ఆన్లైన్లో ఫైల్ అప్లై చేసుకోకుండానే విద్యాశాఖ ఓపెనింగ్ పర్మిషన్ ఇల్లీగల్ గా ఇవ్వడం జరిగింది కానీ రికగ్నేషన్ లేదు రికగ్నేషన్ లేకుండా రికగ్నేషన్ రాకుండా పాఠశాల నడపడానికి వీలు లేదు దాంతోపాటు, బిల్డింగ్ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం లేదు భవిష్యత్తులో పర్మిషన్ వచ్చే అవకాశం కూడా లేదు కాబట్టి ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారకముందే చర్యలు తీసుకోవాలని పాఠశాలకు గదులు ఇరుకుగా ఉండడం, వెంటిలేషన్ లేకపోవడం గ్రౌండ్.లేకపోవడం,అగ్ని భద్రత లకపోవడంజిల్లా కేంద్రంలో ఉన్నటువంటి టాప్పర్మెంట్ ప్రైమ్ స్కూల్ పాఠశాలతో పాటు అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకుంటే హనుమకొండ మండలాం విద్యాధికారి కార్యాలయాన్ని 2000 మంది విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.టాప్పర్మెంట్ ప్రైమ్ స్కూల్, మరియు ఇతర అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులు ఎవరు చేరద్దంటూ ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమతి సభుయులు గడ్డం భరత్ మరియు ఎ.శ్రీవర్ధన్ పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలోదాడులు చేస్తున్న మతోన్మాదులను తీవ్రవాదులుగా పరిగణించాలి



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : దేశంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో రోజు,రోజుకు ఎస్సీ, ఎస్టీలపై పశు వుల కంటే హీనంగా, స్వదేశంలోనే, "పరాయి దేశం" ఉగ్రవాదుల కంటే, కుల, మత పరమైన దాడులు చేస్తున్న కులోన్మాదులను మతోన్మాదులను నిషేధిత ఉగ్రవాదులుగా మన ప్రభుత్వాలు ఎందుకు ప్రకటించకూడదు ?. కులానికో న్యాయం మతానికో న్యాయం గా మన ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఈ విధానం మారాలి. అణచివేత అధికమైతే పూలే అంబేద్కర్ కాన్షీరామ్ వారసులమైన బహుజన సమాజ్ పార్టీ నాయకులం బహుజన ఉద్యమాలు ఉధృతం చేస్తాము. ఈ మనువాదపు ప్రభుత్వాలను ప్రజాక్షేత్రంలోప్రశ్నిస్తాము. బహుజన్ సమాజ్ పార్టీ గుంటూరు

## నిజాం కాలం నుంచి రికార్డులు లేని 413 గ్రామాల్లో రీ సర్వే..
### పైలట్‌గా 5 గ్రామాలు ఎంపిక..
### వచ్చే వారం నుంచి ప్రయోగాత్మకంగా ప్రారంభం..




జనం రిపోర్టార్, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 10:తెలంగాణలో నిజాం కాలం నుంచి ఉన్న నక్షాలకు మోక్షం కల్పించబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి సర్వే చేయని, లేదా సర్వే రికార్డులు లేని 413 గ్రామాలు ఉన్నాయని పేర్కొన్నారు. గత పదేళ్లలో ఈ సమస్యకు ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కారం చూపలేదని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలని నిర్ణయించిందని తెలిపారు. వచ్చే వారం నుంచి ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడతామని, 413 గ్రామాల్లోని ఐదు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు నిర్వహించి దానిలో వచ్చే ఫలితాన్ని బట్టి మిగిలిన గ్రామాల్లోనూ రీ సర్వే చేపడతామన్నారు. ఆయా గ్రామాలలో ఆధునిక సాంకేతికను వినియోగిస్తూ రెండు పద్ధతులలో విస్తృత సర్వే జరుగుతుందన్నారు..ఏరియల్/డ్రోన్ సర్వే పద్ధతి ఒకటి కాగా, ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ పద్ధతి రెండోదని పేర్కొన్నారు. రెండు పద్ధతుల్లోనూ సర్వే చేసి జియో రిఫరెన్స్, క్యాడస్ట్రల్ మ్యాపులు, హక్కుల నమోదు పత్రాలను తయారు చేస్తారని తెలిపారు. ఈ నూతన విధానాల వలన భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని, రైతులు, గ్రామీణ భూయజమానులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాలలో రీ సర్వేలో అనుభవం కలిగిన ఆర్వీ అసోసియేట్స్, మార్వెల్ జియో స్పేషియల్, ఐఐసీ టెక్నాలజీస్, నియో జియో, డ్రోగో డ్రోన్ సంస్థలను ఎంపిక చేశామని మంత్రి తెలిపారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి(కొత్తది), ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను పైలట్ సర్వే కోసం ఎంపిక చేశారు.

# గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే మా ధ్యేయం: సీఎం రేవంత్ రెడ్డి



జనం రిపోర్టార్, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 19 :ఇందిర సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా రైతులకు సోలార్ పంప్ సెట్లు ఉచితంగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 5.7.5 హెచ్ పి పంపుసెట్లు ఇస్తామన్నారు. అచ్చంపేటను మోడల్ నియోజకవర్గంగా మారుస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి....నాగర్ కర్నూల్ పర్యటనలో భాగంగా ఇవాళ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమ్రాబాద్ మండలంలోని మాచారం చేరుకున్నారు. ఈ మేరకు ఆయన ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ కూడా పాల్గొన్నారు. తెలంగాణలో అటవీ హక్కుల చట్టం కింద 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూములకు పోడు పట్టాలు మంజూరైన నేప థ్యంలో బీడు వారుతున్న పోడు భూములకు జలకళను తెచ్చేందుకే సర్కార్ ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ప్రవేశ పెట్టింది.రాబోయే ఐదేళ్లలో 2.10 లక్షల ఎకరాల పోడు భూముల్లో సాగుకు వంద శాతం సబ్సిడీతో సోలార్ పంప్ సెట్లను అందజేయను న్నారు. ఈ పథకాన్ని అమలు చేయడం ద్వారా గిరిజన రైతులు ఆర్థికంగా బలంగా చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా విద్యుత్ సౌకర్యం లేని 6 లక్షల ఎకరాలకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం వర్తించనుంది...గిరిజన రైతుకు 2 ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉంటే సింగిల్ యూనిట్, అంతకు తక్కువగా ఉంటే.. సమీప రైతులను కలిపి బోర్‌వెల్ యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేయనున్నారు.ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం ప్రారంభో త్సవం సందర్భంగా గిరిజన రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవ సాయం కోసం సౌర విద్యుత్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా అదనంగా వచ్చే సోలార్ విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్మాలని ఆయన సూచించారు. గిరిజన రైతులు ఒకే పంట మీద ఆధారపడొద్దని.. వివిధ రకాల పంటలను సాగు చేయాలన్నారు. అప్పుడే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సోలార్ పంపు సెట్ల ఏర్పాటులో భాగంగా అర్హులైన ప్రతి రైతుకు పంపు సెట్లు ఇస్తామన్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఇన్నాళ్లు విద్యుత్ కనెక్షన్లు తీసుకునేందుకు విద్యుత్ శాఖతో గిరిజన రైతులకు తీవ్ర ఇబ్బందులు ఉండే వని.. ఇకనుంచి ఎవరికీ ఇటువంటి ఇబ్బందులు ఉండవు అన్నారు.

## ఇప్ప మంగమ్మకు గణితశాస్త్రంలో డాక్టరేట్



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని పరిమళకాలనీకి చెందిన ఇప్ప మంగమ్మకు గణితశాస్త్రంలో డాక్టరేట్ పట్టా లభించింది .హైదరాబాద్ లోని అనురాగ్ యూనివర్సిటి డీన్ ప్రొఫెసర్ యం.ముత్తారెడ్డి హైదరాబాద్ లో మంగమ్మకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పిహెచ్డి డిగ్రీ ప్రధానం చేశారు.ఇప్ప మంగమ్మ మానవీయ శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వై.ధర్మేందర్ రెడ్డి పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ పరిశోధన శీర్షిక న్యూ మరికల్ సొన్యూషన్స్ ఆఫ్ ఎంహెచ్ డి హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ నానో ఫ్లూయిడ్ ఫ్లో ప్రాబ్లమ్స్ ఓవర్ ఎ ష్రింకింగ్,స్ట్రెచింగ్ సర్ఫేస్ ఇతివృత్తం ఆధారంగా చేయబడింది.ఇది ద్రవగతి శాస్త్రం,కంప్యూటేషన్ హీట్ ట్రాన్స్ఫర్ రంగాల్లో వినూత్న ప్రయోగాలకు సహకురుస్తుంది.ఈ పరిశోధనలో నానోద్రవాల ఎంహెచ్ డి ప్రవాహ లక్షణాలను విశ్లేషిస్తూ పరిశ్రమలు,ఇంజనీరింగ్ అనువర్తనాలకు సంబంధించి సంక్లిష్ట సరిహద్దు సమస్యలను పరిష్కరించేందుకు ఆధునిక సంఖ్యారీతి పద్ధతులను ఉపయోగించారు.ప్రస్తుతం డాక్టర్ ఇప్ప మంగమ్మ హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండలం లోని గార్డెన్ లో హసనపర్తి మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు మేకల రాజన్న మాదిగ కూతురు అయినా చిరంజీవి సౌభాగ్యవతి నవ్య శ్రీనివాస్ పెళ్లి లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎం ఎస్ పి జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నేతలు పుట్ట రవి మాదిగ, ఆరెపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు,రేణుకుంట్ల దుర్గ ప్రసాద్ మాదిగ, దార సారయ్య ,మల్లూరి ఆనందం మాదిగ, పుల్ల శోభన్ మాదిగ, రామంచ సంపత్ మాదిగ, అంబాల కుమార్ మాదిగ రామంచ మల్లేష్ మాదిగ, రామంచ ప్రభాకర్ జయగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బోడ సాంబయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య గారికి ఘనమైన నివాళులు




పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ఆయనజీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పని చేయాలిపెదకాకాని సోమవారం సుందరయ్య గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పని చేయాలని , అదే ఆయనకు మనము విచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం పెదకాకాని మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు.సోమవారం పెదకాకాని సిఐటియు కార్యాలయం లో జి రాజా రమేష్ అధ్యక్షతన జరిగిన సుందరయ్య వర్ధంతి సభలో నన్నపనేని శివాజీ మాట్లాడుతూ సుందరయ్య లాంటి వ్యక్తులు చాలా అరుదుగా జన్మిస్తారని అన్నారు. పిల్లలు పుడితే ప్రజల కోసం పని చేయడానికి అవరోధంగా ఉంటుందని తానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. పార్లమెంటు కు సైకిల్ పై వెళ్ళే వారని, ప్రజల సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి వెళ్ళే వారని అన్నారు.సుందరయ్య ఏ ప్రశ్న వేస్తారోనని అధికార పక్షం భయపడేదని అన్నారు.పేదలకోసం ప్రక్క టౌన్ కు వెళ్ళి సరుకులు తీసుకువచ్చి అసలు ధరకు అందచేసేవారని అన్నారు.కుల నిర్మూలన కోసం పేదల కోసం కూలిపోరాటాలు ఇండ్ల స్థలాలు పోరాటాలు తెలంగాణ రైతాంగసాయుధ పోరాటం భూస్వామ్య దోపిడి పీడనల కు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసంవర్గ పోరాటాలు అనేకమైన పోరాటాలు చేశారనిఅన్నారు .సుందరయ్య గారుతన ఆస్తిని పేదల కు పంచిపెట్టారని అన్నారు.కమ్యూనిస్టుపార్టీర్మాణం లో ముఖ్యపాత్రపోసించిన నాయకులలోసుందరయ్య ముఖ్యుడనిఅన్నారు.వారు చివరికంటా తన జీవితాన్ని కమ్యూనిస్టు గానే గడిపారని, నిబద్ధత, నిరాడంబరంగా ఉండేవారని అన్నారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు కే సత్యనారాయణ యు శివయ్య బి సాంబయ్య ఎస్ నేలాంబరం కే రాఘవయ్య సుందరయ్య కాలనీ వాసులు జె రాజలక్ష్మి కె పాన కాలు ఎం వెంకాయమ్మ ఏ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ హెచ్‌కేఆర్ టోల్ గేట్ నిర్వాహకులపై తీవ్ర విమర్శలు, ఆగ్రహం.....





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 19. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ హెచ్‌కేఆర్ టోల్ గేట్ నిర్వహణపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, సంస్థ ప్రజల ప్రయోజనాలపై చూపుతున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. ( జనం రిపోర్టర్ ) : గత 12 సంవత్సరాలుగా టోల్ వసూళ్ల ద్వారా లాభాలు పొందుతున్న సంస్థ, ప్రజల భద్రతకు అవసరమైన సర్వీస్ రోడ్లు, ఇతర సౌకర్యాల ఏర్పాటులో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన అంశాలు:సేవా రహదారుల లేమి: టోల్ వసూళ్లు సజావుగా జరుగుతున్నా, సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తిగా పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.ఉద్యోగుల వేతనాలపై నిర్లక్ష్యం: 12 సంవత్సరాలుగా ఉద్యోగులకు ఒకే జీతం చెల్లించడం, కనీస వేతనాలు పెంచకపోవడం అన్యాయమని విమర్శించారు.లారీ డ్రైవర్లకు మినహాయింపు: గోదావరిఖని నుండి లోడ్ తీసుకెళ్లి తిరిగివస్తున్న లారీలకు టోల్ మాఫీ కల్పించాలనీ, ఇది వారి భద్రత కోసం అవసరమని అభిప్రాయపడ్డారు.సానిటేషన్, ప్రజా సౌకర్యాల కొరత: స్థానిక ప్రజలకు కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే దృష్టితో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.స్థానికులకు అన్యాయం: సంస్థ స్థానికులను నిర్దిష్ట కారణం లేకుండా ఉద్యోగాల నుండి తొలగిస్తూ, బయట ప్రాంతాలవారిని నియమించడం పూర్తిగా అన్యాయమని గట్టిగా తెలిపారు.సర్వీస్ రోడ్ల నిర్వహణ లోపాలు: ప్రస్తుతం ఉన్న రహదారుల పరిస్థితి దయనీయంగా ఉందనీ, మెయింటెనెన్స్ లోపాల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు.తెగనివ్వదాం ప్రజల కోసం పోరాటం కొనసాగుతుంది"ప్రజల ప్రాణ భద్రతే నాకు ప్రథమర్ధికత. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకునే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదు," అని ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయన జీవితం అంజన్నకే అంకితం
## మరుపురాని మధుర స్వరాగం ఆయన కే సొంతం
### అంజన్న చుట్టూ కోతుల సమూహం-గురుస్వామి చుట్టూ భక్తుల సంద్రోహం



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : రాముడికి నమ్మిన బంటు హనుమంతుండిలా..హనుమంతుడి పూజలకు, సేవలకు,భక్తి పాటలతో హనుమంతుడినే మైమరిపిస్తు అంజన్నను నమ్మిన బంటుగా...గురుస్వామి గా పిలవబడుతూ అందరిచేత మన్ననలు పొందే వ్యక్తి సీపెల్లి శ్రీనివాస్.తల్లిదండ్రి పెట్టి పేరు శ్రీనివాస్ కానీ అందరు గురుస్వామి గానే పిలుస్తారు.ఆయన, తన భార్య దంపతులిద్దరూ చిన్న చిన్న కూలి పనులు చేసుకొని జీవితం గడుపుతూ ఉంటారు.ఈ దంపతులకు సంతానం లేదు కానీ...యేనాడు బాధపడలేదు ఎందుకంటే వారికి కొడుకైనా కొలిచే దేవుడైన అంతా అంజన్నే.వేసవికాలంలో హనుమాన్ మాల ధారణ సమయం వచ్చిందంటే చాలు ఆయన మాల ధరించాల్సి%శీ%దే.కొన్ని రోజులు మాలధారణ ఆలస్యమైనా.. భక్తులంతా ఆయన చెంతకు చేరి వెంటనే మాల ధరించాలని కోరుతారు. ఇక గురు స్వామి మాల ధరించి కంజర చేత పట్టి కాసాపురపు ఆంజనేయునికే జై అంటూ..శ్రీరామ నామం మాకెంతో మధురం...శ్రీనివాస ఛిగ్విలాస గోవిందా...ఓం మంగళ%శీ% ఓంకార మంగళం లాంటి పాటలతో భజన మొదలుపెట్టడంతో భక్తుల్లో హుషారైనా సందడి మొదలవుతుంది.గురు స్వామి వస్తేనే పూజ పెట్టుకుంటాం..బిక్షలు నిర్వహిస్తాం అన్నట్టుగా చాలా మంది భక్తులు వేచి చూస్తారు.ఇక ఆయన వచ్చాడంటే ఇంట్లో పండగ వాతావరణమే సాక్షాత్తు అంజన్నే ప్రత్యేక్షమై ఆశీర్వాధించేలా పూజలు, భజనలు, కీర్తనలు సాగుతాయి.బిక్ష కార్యక్రమాణంతరం ఇంటి స్వాములు గురు స్వామి కి తమకు తోచిన దక్షణ పెట్టి సాగరంగా గౌరవించి ఆయన ఆశీర్వచనాలు తీసుకుంటారు.

## ఏలేశ్వరం ప్రింట్ మీడియా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం



ఏలేశ్వరం, మే 19, ( జనం రిపోర్టర్)ఏలేశ్వరం ప్రింట్ మీడియా సంఘం ఆర్థిక సహకారంతో,వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సోమవారం మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ వాగు రాజేష్,ప్రింట్ మీడియా సభ్యులు,టిడిపి నాయకులు బుగతా శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ సోమవారం ఏలేశ్వరం ప్రింట్ మీడియా సంఘం ఆర్థిక సహకారంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు ఆయన మీడియా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు,ప్రింట్ మీడియా సభ్యులు, వివేకానంద సేవా సమితి సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు సింగరేణి సీఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్మాణం ప్రారంభం....






రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 19. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) హైస్కూల్ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయల నిధులను సింగరేణి సీఎస్ఆర్ ద్వారా మంజూరు చేయించారు. ఈ నిధులతో నూతన పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంజూరైన స్థలాన్ని పరిశీలించేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం బృందంతో కలిసి సందర్శించారు. స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ, "విద్యారంగ అభివృద్ధి మా ప్రథమ ప్రాధాన్యత. ఈ భవన నిర్మాణంతో విద్యార్థులకు ఉత్తమ మౌలిక వసతులు అందిస్తాం," అని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. రామగుండం విద్యా రంగ అభివృద్ధికి ఇది కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచే దిశగా ఇది ఎంతో సహాయకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి, నిర్మాణ విభాగ ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజనీర్స్ సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 37వ డివిజన్‌లో 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 19. రామగుండం నియోజకవర్గంలోని 37వ డివిజన్‌లో (టియుఎఫ్ఐడీసీ)తెలంగాణ పట్టణ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ నిధులతో రూ. 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ పనులు యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.



ప్రజలకు మెరుగైన రోడ్డు సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో, ఈ అభివృద్ధి చర్యలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి, యూత్ కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గానికి అభివృద్ధి విషయంలో, ఉద్యోగ కల్పన విషయంలో ముందు వరుసలో పెడుతున్నాం. 300 కోట్లతో వివిధ పనుల నిర్వహణకు నిధులు కొన్ని పనులు జరుగుతున్నాయి, జాబ్ మేళా ద్వారా 329 మందికి ఉద్యోగాలు కల్పించాం, ఎండాకాలంలో టాంకర్ వ్యవస్థ లేకుండా వాటర్ సప్లై చేశాం మరో 90 కోట్లల రూపాయలు మంచినీటి వ్యవస్థ మెరుగు చేసాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మొదటి సారిగా 60 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి చేరుతున్నాయి, చేరే విధంగా చేస్తున్నాం ఎక్కడ కూడా ఎలాంటి లంచం లేకుండా పూర్తిస్థాయిలో ప్రజలకు ప్రజాపాలన లో సేవ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## 90% సబ్సిడీతో విత్తన వేరుశనగను అందించాలి



శింగనమల ( జనం రిపోర్టర్ ) : మండల వ్యాప్తంగా ముందస్తు వర్షాలతో రైతులు తమ భూములను దుక్కి చేసుకుని వేరుశనగ విత్తనాలను విత్తు కోవడానికి సిద్ధమవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో అందించే వేరుశనగ కాయలు ఇంతవరకు వ్యవసాయ శాఖ గోడౌన్ల నందు సిద్ధం చేయలేదని సిపిఐ మండల కార్యదర్శి ఎం మధు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శి లు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. సకాలంలో వర్షాలు కురుస్తున్నందున మండల పరిధిలోని అన్ని రైతు సేవ అన్ని రకాల విత్తనాలు 90% సబ్సిడీతో రైతులకు అందించాలని, ఎకరాకు మూడు బస్తాల వేరుశెనక్కాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని మండల కార్యదర్శి డిమాండ్ చేశారు. గతంలో వేరుశెనగ పంట సాగు చేసి సకాలంలో వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతుల దగ్గర డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సత్వరమే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, విత్తన శుద్ధి మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారప్ప, వెంకటరెడ్డి, రామకృష్ణ, రామాంజనేయులు, బాలిరెడ్డి, ముత్యాలు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్లేస్లో న్యూసెన్స్ చేసిన ట్రాన్స్ జెండర్స్ బాండ్ ఓవర్



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్.(జనం రిపోర్టర్) :తేదీ: 18.05.2025 నాడు రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో చెరుకు ఆశ మరియు వాంక్డోతు మౌనిక అను ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ హాయత్ నగర్ లోని అనన్య రిసార్ట్ ముందు పబ్లిక్ ప్లేస్లో రోడ్డు మీద సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా అసబ్యకరంగా న్యూసెన్స్ చేయగా, వారిని హయత్ నగర్ పోలీస్ వారు ఈ రోజు తేదీ: 19.05.2025 నాడు హయత్ నగర్ ఎదుట హాజరు పరచగా గారు వారిని బాండ్ ఓవర్ చేసి 50,000/- పర్సనల్ పూచీ కత్తు పై విడిచి పెట్టడం జరిగిం. ఒక సంవత్సరంలో మరల ఇలాంటి తప్పుచేస్తే వారు 50,000/-జరిమానా లేదా జైలు శిక్ష విదించ బడుతుంది. ఈ విధంగా ఎవరైనా పబ్లిక్ ప్లేస్లలో న్యూసెన్స్ చేస్తే చట్ట ప్రకారం చర్య తీసుకొనబడుతుంది.

## కీర్తిశేషులు శ్రీ రామ మోహన్ రావు గారి జ్ఞాపకార్థం కడుపునిండా భోజనం సేవా కార్యక్రమం



పొదిలి (జనం రిపోర్టర్) :హైదరాబాద్ వాస్తవ్యులు, కీర్తిశేషులు శ్రీ . రామ మోహన్ రావు గారి పవిత్ర జ్ఞాపకార్థంగా, వారి కుమారుడు మరియు కుటుంబ సభ్యులు ఒక గొప్ప సత్కార్యానికి శ్రీకారం చుట్టారు. ఈరోజు, నలుగురు నిరుపేదలకు కడుపునిండా భోజనం పెట్టాలన్న మహత్తర ఉద్దేశంతో, హోప్స్ ఫౌండేషన్ ద్వారా భోజనాన్ని అందజేయించారు. ఈ సేవా కార్యక్రమాన్ని హోప్స్ ఫౌండేషన్ మరియు అమ్మ దీవెన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. పొదిలి మరియు పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న నిరుపేదలకు, యాచకులకు ఈ భోజనం సమర్పించబడింది. ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలకు ఈ సహాయం ఓ దీపంలా మారింది. ఇది కేవలం ఓ వ్యక్తి జ్ఞాపకార్థమే కాదు, ఆత్మీయత, మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచిన ప్రయత్నం. శ్రీ . రామ మోహన్ రావు గారి సేవాభావాన్ని గుర్తు చేస్తూ, వారి కుటుంబ సభ్యులు చూపిన ఈ దారిలో నడిచే వారెందరో ఉండాలి. "భోజనం ఒకరి ఆకలిని తీరుస్తుంది, కానీ ప్రేమతో పెట్టిన భోజనం వారి మనసును తాకుతుంది." ఈ కార్యక్రమం దానికి బహుముఖంగా చక్కటి ఉదాహరణ.

## శ్రీమతి మాధవి రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం



పొదిలి(జనం రిపోర్టర్) :హైదరాబాద్‌కు చెందిన శ్రీమతి మాధవి రెడ్డి గారు శంపత్ రెడ్డి గారు) పుట్టినరోజును పురస్కరించుకొని, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఒక మానవతా మిత్రతకు నిదర్శనంగా నలుగురు నిరుపేదలకు ఉచిత భోజనాన్ని అందించడం జరిగింది. ఈ శుభకార్యానికి హోప్స్ ఫౌండేషన్ తోడుగా నిలిచి, ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ భోజన వితరణ కార్యక్రమం హోప్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి మండలం, మల్లవరం గ్రామం లో నివసిస్తున్న నిరుపేదలకు, అలాగే నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భోజనం అందుకున్న ప్రతి ఒక్కరూ, పుట్టినరోజు జరుపుకుంటున్న మాధవి గారు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఇదొక గొప్ప ఉదాహరణ ౹ పుట్టినరోజును ఘనంగా కాకుండా, వినూత్నంగా, సేవా మార్గంలో జరుపుకోవచ్చని చెప్పే ప్రయత్నం. ఈ సేవా కార్యక్రమానికి తోడ్పడిన మాధవి రెడ్డి గారి కుటుంబానికి, హోప్స్ ఫౌండేషన్, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

## టీడీపీ మహానాడుకు తరలి రండి.. మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపు



రేపల్లె(జనం రిపోర్టర్) :తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు విజయోత్సవానికై కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు నియోజకవర్గస్థాయిలో మహానాడు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఈనెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో మహానాడు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు, నాయకులకు, కార్యకర్తలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పేందుకు మహానాడు దోహద పడుతుందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న 2014-19 మధ్యకాలంలో, మహానాడులు నిర్వహించి, పార్టీ వ్యూహాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేమన్నారు. 2019 తర్వాత ఎన్నికల్లో పార్టీ ఓటమి, కరోనా వంటి కారణాలతో మహానాడు కార్యక్రమాలు నిలిచిపోయాయని గుర్తు చేశారు. అప్పటి అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నేపథ్యంలో పార్టీ శ్రేణులలో ధైర్య సాహసాలు నింపేందుకు 2022 మే 27, 28 తేదీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులోను, 2023 లో రాజమహేంద్రవరం లోను మహానాడు కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించామని గుర్తు చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రతి నియోజకవర్గ స్థాయిలో మహానాడు నిర్వహణ ద్వారా, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన వ్యూహాలను సమీక్షించేందుకు మంచి వేదికగా మహానాడు నిలుస్తుందనీ చెప్పారు. రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు వివిధ హోదాలలో పనిచేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహానాడు సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు




రేపల్లె (జనం రిపోర్టర్) :సీపీఎం అగ్రనేత,దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాత, కామ్రేడ్ పుచ్చలపల్లి. సుందరయ్య గారి 40వ వర్ధంతి సభలి రేపల్లె సీపీఎం కార్యాలయంలో పుట్టగుంట.ఆదినారాయణ గారి కుటుంబ సభ్యులు సౌజన్యంతో జరిగినా సుందరయ్య గారి 40వర్ధంతి సభలో సుందరయ్య గారి చిత్రపటానికి సీపీఎం సీనియర్ నాయకులు జి.దానియేలు గారు పూలమాల వేసి నివ్వాలర్పించారు.ఆనతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతగా ఆంధ్రరాష్ట్ర శాసనసభ నేతగా,పార్లమెంట్ నేతగా ప్రజాసమస్యలపై స్పష్టమైన అవగాహనతో ఉండి రాజకీయాలలో ప్రజా ప్రతినిదిగా సమస్యలుపై పూర్తి అవగాహన కలిగినా నేత,స్వాతంత్ర సమరయోధుడిగా పోరాటాలో ముందుండి నడిచారు,నేడు దేశరాజకీయాల్లో నిస్వార్ధంగా ప్రజా సంక్షేమమే ముఖ్యం అనుకునే సుందరయ్య గారి లాంటి నాయకులు కను మరుగయ్యారు,కార్పొరేట్ రాజకీయ వేత్తలు,డబ్బు సంపాదన లక్ష్యంగా, నేరస్తులుగా ఉన్నా వాళ్ళు రాజకీయాల్లోకి రావటం సిగ్గుచేటు అన్నారు.సంపన్న కుటుంబంలో జన్మించినా సుందరయ్య గారు ప్రజలందరి సమానత్వం కోసం కులసమస్యమీద,అంటరానితనంపై దళితులతో సంపక్తి బోజనాలు ఏర్పాటు చేయడం,ప్రజాప్రతినిధిగా సైకిల్ మీద పార్లమెంటుకి వెళ్ళినా నిరాడంబరంగా జీవించినా మహోన్నతవ్యక్తి సుందరయ్యగారు అన్నారు.వ్యవసాయ కార్మికుల సమస్యల మీద నిర్దిష్టమైన అవగాహనతో సంఘాలు ఏర్పాటు, సమస్యలు పరిష్కారం కోసం కృషిచేశారు,కార్మికులు,రైతాంగం,ప్రజా సమస్యలపై సుందరయ్య గారిని ఆదర్శంగా తీసుకుని సీపీఎం ప్రజా సమస్యలు పోరాటంలో ముందంజలో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,ప్రజా సంఘాలు నేతలు వై.కిషోర్,కె.అశ్విరాథం,కె.సాయిప్రసాద్,కెవి. లక్ష్మణరావు,ఎం.వెంకటేశ్వరరావు,కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు...

## సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమిస్తాం సిపిఎం పార్టీ ప్రజాసంఘాల కన్వీనర్ గంగిపల్లి కుమార్



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : స్వాతంత్ర సమరయోధుడు,వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత ప్రజల వేగుచుక్క, కమ్యూనిస్టు గాంధీ,కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో చొప్పదండి మండలంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం పార్టీ ప్రజా సంఘాల కన్వీనర్ గంగి పల్లి కుమార్ అన్నారుసోమవారం రోజున పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చొప్పదండి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా గంగిపల్లి కుమారు మాట్లాడుతూ పేదల పక్షపాతి, కార్మిక,కర్షక ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు.సమాజం పట్ల అతనికి ఉన్న ప్రేమ వర్ణించలేనిదని, పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుంది అని కుటుంబ నియంత్రణ చేసుకొని సమాజం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులని అన్నారు. అగ్రవర్ణాలలో పుట్టి పేరు చివరన రెడ్డి అనే పదాన్ని తొలగించుకొని కుల మతాలకతీతంగా, సమ సమాజ స్థాపనకు కృషి చేశారని , ఆనాటి కాలంలోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారని, కిరాణం కొట్టు పెట్టి లాభాలు లేకుండా పేద ప్రజలకు సరుకులు అందించారని, పార్లమెంటుకు సైతం సైకిల్ మీద వెళుతూ తన నిరాడంబరతను చాటుకున్న మహనీయులని అన్నారు. కుటుంబం నుండి తనకు సంక్రమించిన ఆస్తిని సైతం పేదలకు పంచిన గొప్ప వ్యక్తిఅని, ఆయన సేవలను కొనియాడారు. కూలి సంఘాలు ఏర్పాటు చేసి, కనీస వేతనాల కోసం, రైతులకు గిట్టుబాటు ధర కోసం పోరాడారని, వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది పేదలను ఏకం చేసి, పోరాడిన వీరుడని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ కుల వ్యవస్థను అంటరానితనాన్ని, అసమానతలను చిన్నతనంలోనే ఎదిరించాడన్నారు. నిత్యం ప్రజల కోసమే పరితపించిన గొప్ప మానవతావాది అన్నారు. దండాలు పెట్టే చేతులతో జెండాలు పట్టించి చెప్పు కింది బతుకులను నిప్పుల్లా మండించిన ధీరుడు అన్నారు. ఎదురించడం తెలియని పీడితులకు పిడికిళ్ళు బిగించడం నేర్పాడన్నారు.మట్టి మనుషుల నుండి మహనీయులను తయారు చేశాడన్నారు. తెలంగాణ మాగాణంలో విప్లవాల విత్తనాలు చల్లి వీర గాథల్ని పండించిన యుద్ధ సేనాని సుందరయ్య అని కొనియాడారు. తెలంగాణతో సుందరయ్యది విడదీయరాని విప్లవ బంధం అన్నారు. దేశానికి మతతత్వం రాజకీయాల్లో చేటు అని ఆనాడే చెప్పారన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రతి అంశాన్ని మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. దోపిడి పై, పీడనపై పోరు సల్పడమే సుందరయ్యకు నిజమైన నివాళి అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో మండలంలో బలమైన వర్గ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సుందరయ్య నిరంతరం పేదల పక్షపాతిగా తన జీవితాన్ని త్యాగం చేశారని నేటి సమాజంలో ఎదురవుతున్న ప్రజా సమస్యలపై పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కనకయ్య చంద్రారెడ్డి శేఖర్ తదితరులు నాగభూషణం కృష్ణ హరి శంకర్ అశోక్ పెద్ది రవి కనకరాజు రమేష్ అంజయ్య కనకయ్య భూమయ్య పాల్గొన్నారు.

## సుందరయ్య స్ఫూర్తితో ముందుకు పోదాం. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి.




ఎటపాక, ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా ఈ రోజు ఎటపాకమండల కేంద్రమైన ఎటపాకలోని సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ కామ్రేడ్ పులుసు బాల కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముందుగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మర్లపాటి నాగేశ్వరరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఐ.వి. మాట్లాడుతూ సుందరయ్య గారి ఆదర్శవంతమైన, నిరాడంబరమైన, త్యాగమయమైన, స్ఫూర్తివంతమైన జీవితం గురించి వివరించారు. ఈ పాలకులు ప్రజలకు



చేస్తున్న నమ్మక ద్రోహమైన చర్యలను ఎండగడుతూ, ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను అడుగడుగునా నిలదీస్తూ, సుందరయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు చెయ్యాలని ఐ.వి. పిలుపునిచ్చారు. మతోన్మాదుల కుట్రలనుండి, కార్పొరేట్ శక్తుల దోపిడీ నుండి ఈ దేశాన్ని కాపాడేది సిపిఎం పార్టీ మాత్రమే నని ఐ.వి. అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ కాకా అర్జున్ దొర, ఐ.పద్మ, బుద్దుల భద్రయ్య, జి.హుస్సేన్, జి.హరి, సవలం రాము, ఇరపా అజయ్,

## : డ్రైవర్ అనుశరి కి రావలసిన వేతనం ఇప్పించిన

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



పటాన్ చెరువు నియోజకవర్గంలోని ( జనం రిపోర్టర్ ) : ఇండస్ట్రీ ఏరియా లో "క్రిస్టల్ ప్లాంట్ కంపెనీ"లో అనుశరి అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను డ్రైవర్ గా పని చేయడం జరుగుతుంది... కొన్ని అనివార్య కారణాల వల్ల ఓనర్ హరిలాల్ డ్రైవర్ అనుశరీ నీ డ్యూటీ లో నుంచి తీసివేయడం జరిగింది... "క్రిస్టల్ ప్లాంట్ కంపెనీ" లో ఓనర్ హరిలాల్, ఫిబ్రవరి నెల 15 వేల వేతనం ఇవ్వకుండా డ్రైవర్ అనుశరీ ని ఇబ్బంది పెట్టరు... రావలసిన మొత్తం వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ అనుశరి కి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవి హుటాహుటిన ఓనర్ హరిలాల్ దగ్గరికి వెళ్లి అతని తో మాట్లాడి అనుశరి కి రావలసిన వేత్తనం గురించి మాట్లాడి రావలసిన వేత్తనం ఫిబ్రవరి నెల 15 వేల రూపాయలు.. డ్రైవర్ అనుశరి కి ఇప్పించడం జరిగింది... డ్రైవర్ అనుశరి, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో... అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా లో డ్రైవర్ పోస్టులకు దరఖాస్తులు!



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్. ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్:మే 19హైడ్రాలో డ్రైవర్లుగా పనిచేసేందుకు తెలంగాణ జిల్లాల నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యువత హైదరాబాద్ కు చేరుకున్నారు. అవుట్సో ర్సింగ్ విధానంలో 200 డ్రైవర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల హైడ్రా నోటిఫికేషన్ జారీ చేసింది, దీంతో హైదరాబాద్‌లోని హైడ్రా సంస్థలో ప్రకటించిన డ్రైవర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఉద్యోగాలు ఆధ్వర్యం లోని వివిధ విభాగాలలో 200 ఖాళీలను భర్తీ చేసేం దుకు ఇటీవల నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ పోస్టులన్నీ విపత్తు నిర్వహ ణ, ప్రభుత్వ ఆస్తుల పర్య వేక్షణ వంటి విభాగాలకు చెందిన వాహనాలు నడప డానికి సంబంధించినవిగా సమాచారం. ఈ ఉద్యోగాలకు డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత డ్రైవిం గ్ అనుభవంతో పాటు గత సంవత్సరం స్వల్ప మార్కులతో కానిస్టేబుల్ ఉద్యోగాలకు దూరమైన అభ్యర్థులు మాత్రమే దీనికి అర్హులుగా హైడ్రా పేర్కొంది.అందులో భాగంగా తెలం గాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇచ్చిన నివేదికలో పేర్లు ఉన్నవారి దరఖాస్తు లు మాత్రమే సిబ్బంది స్వీకరించారు. కాగా ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు వేల సం

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారిని కలిసినా మైనారిటీ నాయకులు



కుత్బుల్లాపూర్ ( జనం రిపోర్టర్ ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ రుడా మేస్త్రి నగర్ నిరుపేద మైనారిటీ నాయకులు కైసర్ నగర్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి విన్నపించగా సానుకూలంగా స్పందించి అతి త్వరలో



అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మైనారిటీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియ దళిత సేన అధ్యక్షులు డా ఎం అవిజే జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎండి అజమ్, రహీమ్, ఖలీమ్, మైనారిటీ నాయకులు సుల్తాన్ మీర్జా, కయ్యుమ్, రాకేష్, ఆఫీజ్, ముస్తఫా, షాహిన్ బేగమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : గోదావరి ఖని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై, మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలో రూ.55 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, అదేవిధంగా రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గతంలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ప్రజల అవస్థలు దృష్టిలో ఉంచుకొని, వారికి ప్రతీ రోజు దాదాపుగా గంట పాటుగా ప్రజలకు మంచినీటిని సరఫరా చేయిస్తున్నామని,దానితో పాటుగా 24గంటల నిరంతర సరఫరా అందించాలనే సంకల్పంతో అమృత్ పథకం క్రింద కార్పోరేషన్ కు 88కోట్ల 90లక్షల రూపాయల కేటాయింపు జరిగిందని, తద్వారా కార్పోరేషన్ పరిధిలోని కుటుంబాలకు 24గంటల మంచి నీటి సరఫరాతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు కూడా త్వరతగతంగా జరుగుతాయని,స్వచ్ఛమైన మంచి నీటి సరఫరాకు దాదాపుగా 100 కోట్ల రూపాయలతో సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ల నిర్మాణం కూడా జరుగుతున్నదని, రామగుండం నియోజకవర్గంలో ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచి నీటిని అందించే దిశగా సాగుతున్న పనులకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధ్యక్షులు, తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై వివక్ష చూపిన బీఆర్ఎస్ పార్టీ....

## శ్రీదర్ బాబు ని ఎదుర్కోలేక మహిళా అధికారినిపై అక్కసు...

ఐఏఎస్ అధికారినికి పుట్ట మధు క్షమాపణ చెప్పాలి.....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 19. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో సోమవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు లు, పత్రికా, మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తుంటే ఓర్వలేక, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సంబంధం లేని విషయాల్లో తలదూర్చడం ఎందుకని ప్రశ్నించారు. పుష్కరాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో జరుగుతోందని, ప్రోటోకాల్ వ్యవహారం సీఎం, ప్రభుత్వ పెద్దలు చూసుకుంటారని, కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో నీ జోక్యమేందుకని మధును నిలదీశారు. పుష్కరాల ప్రారంభం సమాచారం పెద్దపల్లి ఎంపీకి కూడా అందించారని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా మంత్రి శ్రీధర్ బాబు అధికారిని శైలజా రామయ్యర్ నిబంధనల మేరకు సమాచార సమాచారం ఇచ్చారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబును ఎదుర్కొనే దమ్ములేక మహిళా అధికారిని పట్ల, పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు సరికాదని, వెంటనే ఆమెకు మధు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో దళితులను ఎలా ఇబ్బంది పెట్టారో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. మా పార్టీ ఎంపీ ప్రోటోకాల్ విషయంలో బీఆర్ఎస్ నాయకుడు ఎందుకు జోక్యం చేసుకున్నారని, దీనివెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మంథని నియోజకవర్గంలో దళితులపై దాడులు, హత్యలు ఇంకా ప్రజలు మర్చిపోలేదని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేని విషయాల్లో జోక్యం చేసుకుని రాద్ధాంతం చేస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఎంపీ ఎన్నికల్లో గడ్డం వంశీ కృష్ణ భారీ మెజారిటీతో గెలుపొందారని గుర్తు చేశారు. స్థానికంగా జరిగే కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఎలా ఉంటుందో కూడా రాజకీయ అవగాహణ లేకుండా మధు మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇంకో సారి తమ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తలదూరిస్తే చూస్తూ ఊరుకోమని, తక్షణమే దేవాదాయ ప్రిన్సిపాల్ సెక్రటరి కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, మాజీ జడ్పీటీసీ లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు వెంటనే పరిష్కరించాలి...

## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 19. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి అర్జీలను స్వీకరించారు.కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఈ. ప్రతాప్ గ్రామ శివారు సర్వే నెంబర్ 48 లో గల 27 గుంటల భూమి మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ మంథని కు రాస్తూ సమస్య పరిష్కారానికి విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం బండారి కుంటకు చెందిన ఏ. శ్రీధర్ 34వ. వార్డులో ఉన్న తన భూమిని అంజయ్య అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకుని సెట్ బ్యాంక్ లేకుండా నిర్మాణం చేశారని, దీనిపై విచారించి



రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రద్దుచేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పెద్దపల్లి ఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన కొదురుపాక రైతులు చెరువు కట్ట నుంచి పొలాలకు వెళ్లే రోడ్డుకు బండలు అడ్డు వేసి రాకపోకలు నిలిపి వేస్తున్నారని, వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన షహీదా బేగం తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని పదవ తరగతి వరకు చదివానని తనకు ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వారధి సొసైటీ రాష్ట్ర అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 22 నుంచి మే 28 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు....

**13 పరీక్ష కేంద్రాలలో**

**4230 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు....-అదనపు కలెక్టర్ డి.వేణు...**



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 19. జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుండి, మే 28 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 2538 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 1692 మొత్తం 4230 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ముల్కనూర్ లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట...

అన్ని హంగులతో కోటి రూపాయలతో ఆలయ నిర్మాణం..

ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్..

నెరవేరిన గౌడ కులస్తుల చిరుకాలకోరిక..





చిగురుమామిడి( జనవరి రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో దాదాపు కోటి రూపాయలతో నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు రామకృష్ణ బృందం ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితేల సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. అద్భుతంగా నిర్మించిన ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులైన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య మాట్లాడుతూ ప్రధాన రహదారి పక్కన ఏడు గుంటల పావు స్థలంలో 4సంవత్సరాల కాలంలో దాదాపు కోటి రూపాయలతో భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.106మంది సభ్యత్వం కలిగిన గౌడ సంఘం సభ్యులమంతా ఐకమత్యంతో భక్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.దశాబ్దాల కల నెరవేరిందని,అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరారు.ఎల్లమ్మ తల్లికి బోనాలు,పోచమ్మ తల్లికి బోనాలు,జోగు తిరుగుట తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్ర గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,మాజీసర్పంచ్ నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ పెసరి జమున రాజేశం,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సాంబారి కొమురయ్య,గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గౌడ్,కార్యవర్గ సభ్యులు గట్టు రాజు గౌడ్,మడ్డి సత్తయ్య, గట్టు తిరుపతి,పైడిపల్లి అంజయ్య,జాగిరి కిషన్,బుర్ర రంగయ్య,పైడిపల్లి అంజయ్య, ముంజ ఐలయ్య,పైడిపల్లి కనకయ్య,పైడిపల్లి తిరుపతి, మల్యాల శ్రీనివాస్,పూదరి వేణుగోపాల్ గౌడ్,చిలువేరి వెంకటేశం,బుర్ర తిరుపతి, నోముల తిరుపతి,పైడిపల్లి అంజయ్య,గట్టు తిరుపతి,వెంకటేష్, పైడిపల్లి నరేష్ రంగు లక్ష్మయ్య మేడి అంబదాస్,రంగు శ్రీధర్,రంగు శ్రీకాంత్,పైడిపేల్లి అనిత,బండారి చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన, ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్, వారి సతిమని మనాలి ఠాకూర్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 19. రామగుండం బి- పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటం గా మారుతుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలని కోరుతూ ర్యాలీ



నార్పల మండల ( జనం రిపోర్టర్ ) : కేంద్రంలో ని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ, ఎఫ్ సి,ఆర్ ఏ, రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఏ వి ఈ, ఆర్డిటి, ఏసి నార్పల మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ చేయడం జరిగింది అదేవిధంగా తాసిల్దార్ ,కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా వక్తకులు మాట్లాడుతూ గ్రామాలలో పిల్లల చదువులకు మరియు ఆరోగ్యమునకు ఇల్లు బడి వ్యవసాయము ప్రతి రంగాలలో కూడా పేద బడుగు బలహీన వర్గాల కుల మతం తేడా లేకుండా అభివృద్ధికి తోడ్పడి ప్రతి ఒక్కరికి సహాయం చేసింది ఆర్ డి టి సంస్థ అలాంటి సంస్థకి ఈరోజు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోవడం వలన ఆర్డిటి సంస్థకి గుండె ఆగిపోయినంత పని అయిపోయినది కావున. ఆర్డిటి సంస్థకి నిధులు రాకపోతే పేద ప్రజలు అభివృద్ధికి పూర్తిగా ఆగిపోతుందని ప్రజలు తిరుగుబాటు చేయాల్సిన అవసరం వచ్చింది అదేవిధంగా ఆర్డిటి సంస్థ ఇన్ని రోజులు మనల్ని కాపాడింది అయితే ఇప్పుడు మనం ఆర్డిటిని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు అదేవిధంగా గ్రామాల్లో విద్య వైద్యం క్రీడలు పొదుపు సంఘాల అభివృద్ధి కొరకు మహిళలకు వ్యక్తిగత రుణాలు ఇచ్చి ఎంతో సహాయం చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు చేయడంలో ఎంతో కీలకంగా పోషించిన ఆర్డిటి సంస్థ అని అన్నారు ప్రభుత్వం చేయలేని పనులు ఆర్ డి టి ఎస్సీ ఎస్టీ బీసీలకు మైనార్టీలకు ఎంతో సహాయం చేసిందని అన్నారు అదేవిధంగా ఈరోజు ఆర్డిటి సంస్థ ఇబ్బంది పెట్టడం చాలా బాధాకరమైన విషయం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి వెంటనే ఆర్డిటి సంస్థను కాపాడవలసిన బాధ్యత వారి మీద ఉందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుజిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ సేవ్ ఆర్ డి టి జేఏసీ కన్వీనర్ దుర్గం రామాంజనేయులు కో కన్వీనర్ రంగాపురం పుల్లప్ప కమిటీ సభ్యులు శివయ్య సుధాకర గంగాధర సూర్యనారాయణ ఎర్రన్న మాజీ ఎంపీటీసీ వేణుగోపాల్ సాకే ఆంజనేయులు ప్రభుదాస్ వెంకటేష్ తుంపెర శివయ్య గ్రామాల నుంచి మహిళలు తదితరులు పాల్గొన్నారు

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## దళితులపై దాడులు: ఎన్ని చట్టాలు ఉన్నా ఈ అఘాయిత్యాలు ఎందుకు ఆగడం లేదు? లోపం చట్టాలదా? వ్యక్తులదా?

### ట్రైనింగ్ ఎస్ఐ అత్యుత్సాహం...

చిగురుమామిడ ( జనం రిపోర్టర్ ) : కాయ కష్టం చేసు కునే ఒక్క సాధారణ దళిత యువకుడు పై పోలీసులు బాధ్యతలు మరిచి విలక్షణ రహితంగా దాడి చేసి రక్తం వచ్చేలా కొట్టడం అమానుష్యమైన చర్య అని ఎస్ ఎస్సి బిసి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ బోయిని వంశీకృష్ణ గారు తీవ్రంగా ఖండించారు. సైదాపూర్ లో శనివారం చిరువ్యాపారం చేసుకునే బత్తుల మహేందర్ అనే దళిత యువకుడి పై సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ అకారణంగా దాడి చేసి కులం పేరుతో దూషించిన ఘటన పైన చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ అమాయకుడైన మహేందర్ ను విచక్షణ రహితంగా కొట్టడం అత్యంత దారుణమైన విషయమని అన్నారు, పోలీస్ శాఖలో కొందరు ట్రైనింగ్ ఎస్సైలు మండలంలో భూ వివాదంలోకి అలాగే ఇసుక మాఫియాకు సహకరిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారు ఇలా చట్టాలని దుర్వినియోగపరచడం చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం పై వెంటనే సదరు ఎస్సై పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని కరీంనగర్ సిపి గారిని అలాగే ఏసీపి గారిని కోరుతున్నాను

## రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా అలువాల రాజేందర్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: పెద్దపల్లి మే 19.చాకలి ఐలమ్మ పోరాట యోధురాలి ఆశయ సాధనే లక్ష్యంగా, మన రజక సంఘ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతారని ఆశిస్తూ, రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి గా పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన అలువాల రాజేందర్ ని నియమించడం జరిగిందని. ఈ నియామకం తక్షణమే అమలోకి వస్తుందని మన రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలువాల రాజేందర్ మాట్లాడుతూ.. నా నియమాకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు కొల్లూరి మల్లేష్, రాష్ట్ర ఉప అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్, మైలారం నాగరాజ్, నవీన్, కుమార స్వామి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో పని చేస్తున్న కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి....

### శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కాంట్రాక్టర్ లైసెన్స్ ను రద్దు చేయాలి...

### టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ డిమాండ్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 19. తెలంగాణ ప్రభుత్వ హాస్పిటల్ లో పని చేస్తున్న కార్మికులకు శానిటేషన్ సెక్యూరిటీ పేషంట్ కేర్ స్లీపర్స్ కాంట్రాక్టర్ ప్రభుత్వ జీవో ప్రకారం కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్ పై, ప్రభుత్వము, సంబంధిత అధికారులు తక్షణమే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ డి పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం ఆని ఈ సందర్భంగా టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ హాస్పిటల్ లో పని చేస్తున్న కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్ లైసెన్స్ ను రద్దు చేయాలని, అలాగే కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించకుండా. పిఎఫ్ సరిగా కట్టకుండా రెండు లేదా మూడు నెలలకు ఒకసారి జీతాలు చెల్లిస్తున్నాడు. కార్మికులు వారానికి ఒకసారి షిఫ్ట్ చేంజ్ కావాలి కానీ నెలరోజుల దాకా డ్యూటీలు చేపిస్తూ, కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడు, ప్రభుత్వ జీవో ప్రకారం వేతనం 15,600 రూపాయలు ఉంటే కేవలం 11,000 రూపాయలు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నాడు. మిగతా 4600 రూపాయలు ఏం చేస్తున్నారో కాంట్రాక్టర్లు అందరూ వారం రోజుల లోపు ప్రతి కార్మికులకు లెక్క చెప్పాలి, అలాగే కార్మికులకు పిఎఫ్ నెంబర్లు ఇవ్వాలి, ఈ ఎస్ ఐ కార్డులు ఇవ్వాలి, ఐడెంటి కార్డులు ఇవ్వాలి రెండు జతల డ్రస్సులు కార్మికులకు ఇవ్వాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి, లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం ఆని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారంనిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు.ప్రజావాణిలో (119) దరఖాస్తులు రాగా రెవిన్యూ సమస్యలతో పాటు హౌసింగ్, డిపిఓ, ఇర్రిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డు, పశు సంవర్ధక, డీఆర్ డిఓ(పెన్షన్), పోలీస్ శాఖలకు చెందిన అర్జీలు ఉన్నాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 29 వ తేదీ రోజున శ్రీ నంబిగురు స్వామి మఠం భూముల కౌలు హక్కు వేలం పాట..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా, నవాబ్ పేట్ మండలం,చిట్టిగిద్ద/తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గల నంబిగురు స్వామి మఠం యొక్క వ్యవసాయ భూములు 491( 26.04) మొత్తం (60.14) అరవైఎకరాల పద్నాలుగు గుంటల భూమినిలి (3) సం.లు వ్యవసాయము చేసు కొనుట గురించి కౌలుకు ఇచ్చుటకు తేది 29.05.2025 గురువారం రోజు ఉ,, 11.00 లకు నంబి గురు స్వామి మఠం ప్రాంగణం లో కౌలు హక్కు వేలం పాట జరుప బడును వేలంపాటలో పాల్గొనువారు రూ 5000/- లు డిపాజిట్ చేసి కౌలుహక్కు వేలం పాట లో పాల్గొనాలి. హక్కు పొందని వారికి డిపాజిట్ రూపాయలు వాపసు ఇవ్వ బడును. కావున ఆసక్తి గల వ్యవసాయ దారులు,రైతులు కౌలుహక్కు వేలం పాట లో పాల్గొనాలని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్.



పొన్నూరు మే 19 . జనం రిపోర్టర్:అధ్యాపకులకు పరిశోధన, డేటా విశ్లేషణ, అకాడెమిక్ రచన, పాలసీ అనుసంధానంతోపాటు ఆధునిక బోధన పద్ధతులపై లోతైన అవగాహన అవసరమని యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలోని ఫిలాసఫీ ప్రొఫెసర్ బాలగణపతి దేవరకొండ అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ( ఐసీఎస్ఎస్ఆర్) ఆర్థిక సౌజన్యంతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ అదర్ ఇండియన్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ ఆధ్వర్యంలో "ఏ టూ వీక్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ ఫర్ ఫ్యాకల్టీ ఇన్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ ఆన్ ఎన్‌హ్యాన్సింగ్ మెథడోలాజికల్ ఎక్స్‌పర్టైజ్ అండ్ టెక్నాలజికల్ అడాప్షన్" అనే అంశంపై రెండు వారాల పాటు జరగనున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలోని ఫిలాసఫీ ప్రొఫెసర్ బాలగణపతి దేవరకొండ మాట్లాడుతూ గుణాత్మక%–%పరిమాణాత్మక పద్ధతులపై శిక్షణతోపాటు కేస్ స్టడీ, ఫీల్డ్ రిసెర్చ్ విధానాలపై మేథడాలజికల్ ట్రైనింగ్ అవసరమన్నారు. కొత్త సాఫ్ట్‌వేర్‌లపై ప్రాక్టికల్ ట్రైనింగ్, డేటా విజువలైజేషన్ టెక్నిక్స్‌ను అధ్యాపకులందరూ నేర్చుకోవాలన్నారు. రీసెర్చ్ ఆర్టికల్స్ నిర్మాణం, ప్లాగరిజం నివారణ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురణకు ప్రామాణిక ప్రమాణాలపై తగిన సూచనలు అందించారు. విద్యార్థుల కోసం మల్టీడిసిప్లినరీ కోర్సులను డిజైన్ చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్ఐసీ మాజీ డైరక్టర్ జనరల్ డాక్టర్ సీఎస్ఆర్ ప్రభు మాట్లాడుతూ విద్యారంగ మార్పుల గురించి, డిజిటల్ సాధనాల వినియోగం, మరియు సమాజంపై పరిశోధనల ప్రభావం వంటి అంశాలపై ప్రసంగించారు. నేటి విద్యావాతావరణంలో సామాజిక శాస్త్రాలు మరియు మానవిక శాస్త్రాల్లో పరిశోధన మరియు బోధన అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అధ్యాపకుల టీవీపద్ధతిశాస్త్ర నైపుణ్యాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడం అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమం అధ్యాపకులు పరిశోధనా పనితీరు, బోధనా వ్యూహాలు, మరియు సాంకేతిక టూల్స్ వాడకంలో మేధస్సుతో కూడిన అభివృద్ధిని సాధించేలా ఉపయోగపడుతుంది. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో పట్టుబడ్డ పేకాట రాయుల్లు.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 19. ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం దగ్గరలోని ఒక ఇంట్లో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, ఎన్టిపిసి ఎస్ఐ టి.ఉదయ్ కిరణ్ తన సిబ్బంది యుక్తంగా వెళ్లి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 2,390 రూపాయలను, పేక ముక్కలను సీజ్ చేసినారు. పేకాట ఆడుతున్న నిందితుల వివరాలు రామ్మశ్రయ్ రామ్, షేక్ ఎండి అఫ్జల్, సద్దాం హుస్సేన్ ఖాన్, షకీల్ ఖాన్, పప్పు సాహ్ని, సిఫాహి సింగ్,నిందితులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం మైనది.

## చేనేత సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ఈరోజు వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డా"ఈవూరు గణేష్ అధ్యక్షతన రేపల్లె నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు వారికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల గూర్చి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర చేనేత కార్యదర్శి పట్టా శ్రీనివాసరావు బాపట్ల జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు వంగర భాను ప్రసాద రేపల్లె నియోజకవర్గ చేనేత విభాగం అధ్యక్షులు కందుల సురేష్ సంఘభతుని సూర్యనారాయణ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు శొంటి సురేష్ నడింపల్లి సర్పంచ్ సుబ్బారావు గారు జొన్న రాంబాబు పీట నాగేశ్వరావు కాశీ ప్రభాకర్ వెంకటేష్ రావు తదితరులు పాల్గొన్నారు

## : విషపు టీగల సమస్య పరిష్కారం అధికారులను అభినందిస్తున్న రైతు



మొగల్తూరు: మే 19 జనం రిపోర్టర్: ప్రజా సమస్యల పరిస్కార వేదికలో వచ్చిన సమస్యను పరిష్కారించిన అధికారులను రైతు స్వయంగా అభింనదించడంతో అధికారులు, సిబ్బందిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మండలలోని పేరుపాలెం నార్త్ కు చెందిన అడబాల వెంకట నాయుడు ఇంటి అటుకుపై విషపు టీగలు గూడుకట్టుకున్నాయి. విషపు టీగలు కుడితే ప్రాణాపాయం కావడంతో బాధిత రైతు గత సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదికలో పిర్యాదు చేశాడు. దీంతో అధికారులు విషపుటీగలను అంతరించడంతో ఓఎన్ జీసీ వారికి అనుభవం ఉండటంతో సంబందిత అధికారులను సంప్రదించారు. అయితే వారి నుండి సమాచారం రావడం ఆలస్యం కావడంతో సీతారాంపురంలోని ప్రవేటు వ్యక్తులను సంప్రదించడంతో వారు రైతు ఇంటికి చేరుకుని విషపు టీగలను అంతమొందించారు. దీంతో రైతు సోమవారం అధికారులను అభినందించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కె రాజకిశోర్, ఎంపీడీవో సిహెచ్ఐ త్రిశూలపాణి, నవీన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుసలోని కుంటలో అక్రమంగా మట్టి దందా చోద్యం చూస్తున్న అధికారులు




19/05/2025
DC GWMC / Tah Hasanparthy.
7386464531

హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి లోని అవుసలోని కుంటలో గత కొన్ని రోజుల నుండి రాత్రి సమయంలో 10:30 నుండి తెల్లవారు 4:30 గంటల వరకు అక్రమంగా మట్టి తీసి ఇండ్ల నిర్మాణానికి అమ్ముతున్నారు ఇట్టి విషయంలో పలుమార్లు పై అదికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయింది నిన్న 100 డైల్ చేసిన ఫలితం లేదు హసన్పర్తి కి చెందిన కనపర్తి కిరణ్ అనే వ్యక్తి అక్రమంగా మట్టి తీస్తున్నాడు కావున తనపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈరోజు కలెక్టర్ కి పిటిషన్ ఇవ్వడం జరిగింది

## వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా మండల కన్వీనర్ గా షేక్ అక్బర్ .



పొన్నూరు మే 19. జనం రిపోర్టర్:వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పొన్నూరు మండల కన్వీనర్ ములుకుదురు గ్రామానికి చెందిన షేక్ అక్బర్ ను నియమించినట్లు పొన్నూరు నియోజకవర్గ వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా కన్వీనర్ మహమ్మద్ ఖాసిం తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన నియమకాన్ని వెల్లడించారు. మండల%శీ% లోని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని షేక్ అక్బర్ తెలిపారు. మండల కన్వీనర్ గా ఎన్నికైన షేక్ అక్బర్ ను వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా సభ్యులు అభినందించారు.

## మినీ మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ




శింగనమల / ( జనం రిపోర్టర్ ) : గార్లదిన్నె మండల కేంద్రంలో 21వ తేదీ బుధవారం న మినీ మహానాడుని నిర్వహిస్తున్న నేపథ్యంలో మండలంలోని టీ కన్వెన్షన్ హాల్ ని నాయకులతో సోమవారం ఎమ్మెల్యే బండారు శ్రావణి పరిశీలించారు. మినీ మహానాడుని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని టిడిపి పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి , టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసా నాయుడు , రామలింగ రెడ్డి , టీడీపీ నాయకులు పాల్గొనారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో




శింగనమల / ( జనం రిపోర్టర్ ) : బుక్కరాయసముద్రం గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పనులను ఏపీవో సుజాత బుక్కరాయసముద్రం మండల పరిధిలోని జంతలూరు గ్రామంలో సోమవారం క్షేత్ర పర్యటనకు వెళ్లి ఆకస్మిక పరిశీలన చేసారు. ఉపాధి హామీ శ్రామికులు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి పనులను చేయాలని సూచనలిస్తూ, ఎన్ఎంఎంఎస్ పోర్టల్ నందు శ్రామికుల హాజరు శాతాన్ని పరిశీలించి పనులు చేస్తున్న శ్రామికుల పేర్లను చదివి వినిపించారు. పిమ్మట ఉపాధి హామీ పథకంలో ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## కన్నుల పండవగ ఉల్లంపల్లిలో హనుమాన్ శోభాయాత్ర...

### 20వేల విలువచేసే స్వామి వారి పల్లకిని అందజేసిన శ్రీకాంత్,శ్రీను..

### జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు.. ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు..




చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో హనుమాన్ శోభయాత్రను శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు సోమవారం రాత్రి కన్నుల పండవగా నిర్వహించారు. వందల్లో భక్తులు తరలివచ్చి పల్లెకి సేవలో ఉన్న ఆంజనేయ స్వామి చిత్రపటం వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు జైశ్రీరామ్ జై హనుమాన్, జై ఆంజనేయం అంటూ పల్లకి సేవలో గ్రామాల్లోని పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు.ఉల్లంపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీకాంత్ మానస కుటుంబ సభ్యులు,కొలిపాక శ్రీను మంగవ్వ కుటుంబ సభ్యులు దాదాపు 20వేల రూపాయలు విలువ చేసే స్వామివారి పల్లకి సేవను శ్రీ ఆంజనేయ స్వామి భక్త బృందానికి అందజేశారు.ఈ శోభాయాత్రలో ఆంజనేయస్వామి వేషధారణలో దీక్షపరులు తమ భక్తులు చాటారు.ఈ కార్యక్రమంలో కొండ పురుషోత్తం, బుర్ర సంపత్ గౌడ్,కొత్తపల్లి శ్రీకాంత్,కొలిపాక పవన్,జనవేణి అనిల్,కొండ మల్లికార్జున్,కొలిపాక శ్రీనివాస్,దినేష్,శంకర్,చీమూర్తి నరసయ్య,రాజు,బండారి సాగర్,నవీన్, శ్రీనివాస్,మణిదీప్,సిద్దు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా కంది వేణు తొమ్మిదవ సారి ఏకగ్రీవం....



చిగురుమామిడి (జనం రిపోర్టర్ ):చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామం పురుషుల పొదుపు సంఘం ఎన్నికలు ఈ రోజు అనగా సోమవారం నాడు పురుషుల పొదుపు సంఘం భవనం లో మాజీ అధ్యక్షుల కమిటీ అద్వర్యం లో నూతన అధ్యక్షులు డైరెక్టర్ ల కొరకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నికలో కంది వేణు తొమ్మిదవ సారి గ్రామం పురుషుల పొదుపు సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. ఉపాధ్యాక్షునిగా కూతురు సంపత్ రెడ్డి ఎన్నిక కాగా డైరెక్టర్ లు గా వంగ మల్లేశం. మర్రి ఒదయ్యా. జితేందర్ సింగ్. మడా శ్రీనివాస్. సంది రాంరెడ్డి. పోతరవేణి రాజయ్య. బత్తిని సురేందర్. మర్రి బాల్లయ్య. ఇనుగాలా ఐల్ రెడ్డి. బోయిని సతీష్ లు ఎన్నిక కబడ్డారు. గణకుడిగా గుర్రాల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైనరు. ఈ సందర్భంగా అధ్యక్షులు కంది వేణు మాట్లాడుతూ 2011 వ సంవత్సరం లో 59 మందితో ఏర్పడ్డ పొదుపు సంఘం ఇప్పుడు 470 మంది సభ్యులతో విజయవంతంగా దూసుకెళ్తుంది అని. అంతేకాకుండా జిల్లాలోనే మంచి గుర్తింపు సాధించమని సొంత పొదుపు సంఘం భవన నిర్మాణం చేసుకోడం జరిగింది అని. ఇన్సూరెన్స్ లు సకాలం లో చెల్లించడం జరుగుతుంది అని . ప్రస్తుతం 89 లక్షల నిధులతో సంఘం ఎంతో అభివృద్ధి దిశగా నడుస్తుంది అని ఇక ముందు ఇంక ముందు వెళ్లేలా అభివృద్ధి సాధించేలా నా వంతు కృషి చేస్తా అని వారూ అన్నారు అంతే కాకుండా తన గెలుపుకి దోహదపడిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసి. తన పైన నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘాన్ని జిల్లాలో ఉన్నతమైన స్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా అందరిని కలుపుకొని అహర్నిశలు కృషి చేస్తా అని ఈ ప్రకటనాలో వారూ తెలియజేయడం జరిగింది.

# దేశవ్యాప్తంగా అతి భారీ వర్షాలు : ఐఎండి



అమరావతి : దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. ఈసారి నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా దేశాన్ని తాకనున్నాయని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 24వ తేదీనే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఇవి అండమాన్ నికోబార్ దీవులందంతట విస్తరించాయని, అనుకున్న సమయం కంటే ఐదు రోజుల ముందుగానే ఇవి అండమాన్‌ను చేరాయని తెలిపారు. ముందుగా ఈ నెల 27వ తేదీన నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయని ఐఎండి అంచనా వేసిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాల ప్రభావంతో కేరళ, కర్నాటక, గోవా, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, కోస్తాంధ్ర, తెలంగాణకి కూడా వర్ష సూచన ఉందని చెప్పింది. అటు అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఇక ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల్లో ధూళి తుఫాన్లు వచ్చే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. ఇప్పటికే బెంగళూరులో కుండపోత వాన కురుస్తోంది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. ఆగ్నేయ బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగానే ఈ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ప్రకటించారు.

# తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు



హైదరాబాద్ : తెలంగాణలో నేటి నుండి మద్యం ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఫుల్ బాటిల్‌కు రూ.40, హాఫ్ బాటిల్‌కు రూ.20 మరియు క్వార్టర్ బాటిల్ రూ.10 వరకు ధరల పెరుగుదల ఉండవచ్చు. అధికారికంగా ఇంకా ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, ఆదివారం డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ అందుబాటులో లేకపోవడం, సవరించిన రేట్లతో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయడంలో మార్పులు జరుగుతున్నాయని సూచిస్తుంది. అధికారిక ప్రకటన లేదని, ధరల స్థిరీకరణ కమిటీ ఇప్పటికే మద్యంపై 10% నుండి 15% పెంపును సూచించిందని అధికారులు చెబుతున్నారు. అయితే సిఫార్సులను ముఖ్యమంత్రి ఆమోదం పొందాల్సి ఉందని, ఫైల్ ఆయన పరిశీలన కోసం పెండింగ్‌లో ఉందని అధికారులు పేర్కొన్నారు. ధరల పెరుగుదలతో నెలకు రూ.150 కోట్ల వరకు అదనపు ఆదాయం వస్తుందని వారు భావిస్తున్నారు. వైన్ డీలర్లకు కూడా ధరల పెరుగుదల గురించి అధికారికంగా సమాచారం ఇవ్వలేదని, ఈ పెంపు కొత్త స్టాక్‌లకు వర్తిస్తుందా లేదా ఉన్న స్టాక్‌కు వర్తిస్తుందా అనేది వారికి స్పష్టత లేదు. మద్యం ఆదాయాన్ని పెంచడం ద్వారా ఖజానా నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం బీర్లు, బార్లపై మాత్రమే ఆధారపడి రాష్ట్రాన్ని పాలిస్తున్నదా అని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.హరీష్ రావు ప్రశ్నించారు.

# టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్?

## మహానాడులో ప్రకటన !



అమరావతి : టిడిపిలో నారా లోకేష్‌కు కొత్త పదవి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాతో పాటు కార్యకర్తల సంక్షేమ నిధి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే ఇప్పుడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్‌ను చేసే అవకాశం ఉందని పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పార్టీలో, ప్రభుత్వంలో లోకేష్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలే కాకుండా ఇతర శాఖలకు సంబంధించిన కొన్ని ప్రాజెక్టులను కూడా చూసుకుంటూ కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ అధినేతగా ఉన్న చంద్రబాబు నాయుడు పూర్తిగా పాలనపైనే దృష్టి సారించారు. పార్టీ కార్యాకాలపాలపై ఆయన అంతగా దృష్టి సారించడం లేదని, ఎక్కువగా లోకేష్‌కే అప్పగించారని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇప్పటికే లోకేష్ పార్టీలో యువనాయకులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారని అంటున్నారు. ఇటీవల వైసిపి నేతల ఖాళీతో రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన సంగతి తెలిసిందే. అదేవిధంగా కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు కూడా ఖాళీ అయ్యాయి. ఈ స్థానాల్లో కూడా లోకేష్ తన టీం సభ్యులకే అప్పగించారని పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో ఆయనకు పార్టీలో ఈసారి కీలక బాధ్యతలు అప్పగించాలని అధినేత ఆలోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి హోదా కొంతమంది నేతలకు ఉంది. ఒక పదవిలో ఒక వ్యక్తి మూడుసార్లు కంటే ఎక్కువ ఉండకూడదని లోకేష్ రెండేళ్ల నుంచి ఖరాఖండిగా చెబుతున్నారు. ఈ నిబంధన ఉండాలని ఇటీవల జరిగిన పొలిట్‌బ్యూరో సమావేశంలో తీర్మానం చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా లోకేష్ మూడుసార్లు కంటే ఎక్కువగానే కొనసాగుతున్నారు. ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి అప్పగించే అవకాశం ఉందని చెబుతున్నారు. టిడిపిలో వర్కింగ్ ప్రెసిడెంట్ అనే పదవి లేదు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో ఆ పార్టీ మహానాడు జరగనుంది. ఈ మహానాడులో లోకేష్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలంటూ తీర్మానం ప్రతిపాదించి ఆమోదించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పార్టీ పూర్తి బాధ్యతలు ఇక లోకేష్ చూసుకునే అవకాశాలు ఉన్నాయి.

# ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే నా ఆకాంక్ష!



అమరావతి : ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే తన ఆకాంక్ష అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జన్యుపరంగా, వారసత్వంగా వస్తున్న వ్యాధులను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం అని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోందన్నారు. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ఈరోజు విజయవాడలో మంత్రి సత్యకుమార్ మీడియాతో మాట్లాడారు. 'ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే నా ఆకాంక్ష. రాష్ట్రంలో 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారు. 2100 మంది తలసీమియాతో, ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారు. జన్యుపరంగా, వారసత్వంగా వస్తున్న ఈ వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. బాధితులకి క్రమం తప్పకుండా ఉచిత రక్త మార్పిడి చేస్తున్నాం. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నాం. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోంది. గిరిజన ప్రాంతాల్లో 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా, 10 లక్షల 50 వేల మందికి స్క్రీనింగ్ చేశారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారు, 2100 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. జన్యుపరమైన సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నాం. నోడలాఫిసర్లకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు శిక్షణ ఉంటుంది. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ జరుగుతుంది' అని మంత్రి సత్యకుమార్ చెప్పారు.

# పుష్కర సరస్వతికి ప్రణామం



ప్రతి నదికి ఏడాదికి ఒక్కసారి పుష్కరాలు జరుగుతాయి. బృహస్పతిలో ఆయా రాశులు ప్రవేశించడంతో ఆ నదికి పుష్కరాలు జరుగుతాయి. ఈనెల 15న గురువారం బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించడంతో ఉదయం 5.44 గంటలకు సరస్వతినదికి పుష్కరాలు ఆరంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం... సరస్వతీ నది పుష్కరాలు ఉత్తరాదిలో నాలుగుచోట్ల, దక్షిణాది లో తెలంగాణలోని కాళేశ్వరంలో మాత్రమే జరుగుతున్నాయి. నది పుట్టినచోటుగా గుర్తించిన ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని గంగా, యమున, సరస్వతి (అంతర్వాహిని)నదులుగా భావించే ప్రయాగ్‌రాజ్, గుజరాత్‌లోని సోమనాథ్, రాజస్థాన్‌లోని పుష్కర్ వద్ద సరస్వతీనదికి పుష్కరాలు జరుగుతున్నాయి.

పుష్కర స్నానం..పుణ్యఫలం..

పుష్కర స్నానం... ఎంతో పుణ్య ఫలం. నది స్నానాలు చేస్తే మానవ జీవన గమనంలో తెలిసో, తెలియకో చేసిన పాపాలు తొలగుతాయని పురాణాల్లో పేర్కొన్నారు..

తర్పణలు, పిండప్రదానాలు..

సాధారణంగా నదీస్నానాల్లో తర్పణం, పిండ ప్రదానం, శ్రాద్ధకర్మ పిండప్రదాన కర్మలు చేసి పితృదేవతలను తృప్తిపరిచి వారి ఆశీస్సులు అందుకోవడం శుభప్రదమని విశ్వసిస్తారు. మొదటిరోజు హిరణ్య శ్రాద్ధం తొమ్మిదోరోజు అన్నశ్రాద్ధం. పన్నెండో రోజు ఆమ శ్రాద్ధం చేయడం మంచిదని పురాణాల్లో పేర్కొన్నారు.

పుష్కరకాల స్నానం..

నీరు నారాయణ స్వరూపం. అందుకే ఆయన స్పర్శతో పాపాలు తొలగిపోతాయని విశ్వాసం. తీర్థ, నదీస్నానాలు ఉత్తమం. దానికన్నా పుష్కరస్నానం ఉత్తమోత్తమం. ఆ సమయంలో దేవతలంతా పుష్కరుడితో నదిలో ప్రవేశిస్తారని విశ్వాసం. పుష్కరకాలంలో స్నానమాచరిస్తే 12 సంవత్సరాల కాలం 12 నదుల్లో స్నానాలు చేసినంత పుణ్యం లభిస్తుందని పురాణాల్లో లిఖించబడింది.

నదికి వాయినాలు..

సుమంగళిగా జీవితాంతం ఉండాలని కోరుకుంటూ ఆడపడచులు పుష్కరాల సందర్భంగా నదీమతల్లికి వాయనాలు సమర్పిస్తారు. ఇలా చేస్తే విఘ్నాలు తొలగి శుభాలు కలుగుతాయని విశ్వాసం, చీర, రవిక, గాజులు, పసుపు, కుంకుమ, పుస్తె, మెట్టెలను పూజించి నదిలోకి జారవిడుస్తారు. ముత్తైదువులకు వాయినాలు ఇచ్చి ఆశీస్సులు అందుకుంటారు.

12 రోజులు హోమాలు..

మే 15 గురువారం శ్రీ దత్తా త్రేయ, శ్రీ కార్తవీర్యార్జున హోమం, 16న శుక్రవారం సంకష్ట హర గణపతి హోమం, 17న శనివారం శ్రీ హయగ్రీవ, శ్రీ స్వయంవర పార్వతి హోమం, 18న ఆదివారం శ్రీ పుత్ర కామేష్టి హోమం జరిగాయి. నేడు మేధా దక్షిణామూర్తి మహా అమృత మృత్యుంజయ హోమం, మంగళవారం కాలభైరవ హోమం, బుధవారం సుదర్శన హోమం, గురువారం శ్రీ సూక్త హోమం, శుక్ర వారం పురుష సూక్త హోమం, శనివారం నవగ్రహ, శ్రీ మత్స్య హోమం, ఆదివారం శ్రీ రుద్రహోమం, 26, సోమవారం చండి హోమాలు నిర్వహించనున్నట్లు ఈఓ పేర్కొన్నారు.

12 రోజులు హారతి..

12 రోజులపాటు సరస్వతిఘాట్ వద్ద కాశీకి చెందిన ఏడుగురు పండితులచే తొమ్మిది నవ రత్నమాలిక హారతులను ఇస్తున్నారు. హారతి వీక్షణకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. హారతి ఇవ్వడానికి ఏడు గద్దెలు ఏర్పాటు చేసి ఏడు జీవనదులు గంగా, యమున, గోదావరి, నర్మద, సింధు, సరస్వతి, కావేరి పేర్లు ఏర్పాటు చేశారు.

పీఠాధిపతుల పుష్కర స్నానాలు..

పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ ఒక పీఠాధిపతి పుష్కర స్నానం చేస్తున్నారు. పుష్కర ప్రారంభం మే 15న మొదటి రోజు శ్రీ గురుమద నానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్‌కు చెందిన మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభించారు. మూడవ రోజు మే 17న తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి, మే 18న పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యా శంకరభారతీ మహాస్వామి, నేడు నాసిక్ త్రయంబకేశ్వర్ మహామండలేశ్వర్ ఆచార్య సంవిదానంద సరస్వతి మహారాజ్, మే 23న హంపి విరుపాక్ష పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామివార్లు పుష్కర స్నానం ఆచరిస్తారు.

17 అడుగుల ఏకశిల

సరస్వతిమాత విగ్రహంసరస్వతి ఘాటులో 17 అడుగుల ఏకశిలా విగ్రహాన్ని తమిళనాడులోని మహాబలిపురంలో శిల్పులు ప్రత్యేకంగా రూపు దిద్దారు. ఆ విగ్రహం చుట్టూరా నాలుగు వేదమూర్తులయిన రుగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అధర్వవేదం విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆ విగ్రహాన్ని సరస్వతినది పుష్కరాల సందర్భంగా 15న సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.

# సముద్రగర్భంలో పెను విస్ఫోటం!

## బద్దలయ్యేందుకు సిద్ధంగా ఉన్న అగ్నిపర్వతం

## పసిఫిక్‌లో అత్యంత క్రియాశీలకంగా 'సీమౌంట్'

## గతంలో పేలినప్పుడు ఏకంగా 10,000 భూకంపాలు



అగ్నిపర్వతం బద్దలైనప్పుడు నిప్పులు చిమ్ముతూ లావా నింగిలోకి ఎగసిపడటం, విపరీతంగా ధూళి సమీప గ్రామాలపై దుమ్ము దుప్పటి కప్పేయడం టీవీల్లో చూసే ఉంటారు. వీటికి పూర్తిభిన్నమైన అగ్నిపర్వతం అతి త్వరలో బద్దలుకానుందని ఖగోళ శాస్త్రవేత్తలు ప్రకటించారు. అమెరికాలోని ఒరెగాన్ రాష్ట్రంలోని ఆస్టోరియా నగర తీరానికి 300 మైళ్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రం లోపల ఈ అగ్నిపర్వతం దాగి ఉంది. దీని పేరు యాక్సియల్ సీమౌంట్. భూ ఉపరితలం మీద కాకుండా పసిఫిక్ మహాసముద్రం ఉపరితలానికి 1.4 కిలోమీటర్ల లోతులో ఉండటమే ఈ అగ్నిపర్వతం ప్రత్యేకత.

### ఎందుకంత ప్రత్యేకత?

ఈ అగ్నిపర్వతం రెండు భూ పలకలు ఢీకొనే చోట ఏర్పడింది. పసిఫిక్ భూ పలక, జువాన్ డీ ఫ్యూకా భూ పలకలు తరచూ అత్యంత స్వల్పంగా కదులుతుంటాయి. ఈ క్రమంలో ఇవి పరస్పరం తగులుతూ భూమి ఉపరితల పొరల కదలికలకు కారణం అవుతున్నాయి. వీటి సమీపంలో ఉన్న ఈ అగ్నిపర్వతం త్వరలో బద్దలయ్యే అవకాశం ఉందని శాస్త్రవేత్తల తాజా అధ్యయనంలో తేలింది. ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీలోని హ్యాట్‌ఫీల్డ్ మెరైన్ సైన్స్ సెంటర్‌లో పరిశోధకుడైన బిల్ చాడ్విక్ ఈ వివరాలను వెల్లడించారు. "భూకేంద్రంలో ద్రవరూపంలోని శిలలు అగ్నిపర్వతం ద్వారా బయటకు వస్తాయి. ఈ శిలాద్రవం (మాగ్మా) వెంటనే సముద్ర జలాలకు తగిలి చల్లబడుతుంది. ఈ క్రమంలో అక్కడి సముద్ర జలాలు వేడెక్కుతాయి" అని చాడ్విక్ చెప్పారు. వేల కొద్దీ భూకంపాలు! "అగ్నిపర్వతం ఎత్తు కేవలం 3,300 అడుగులు. కానీ అత్యంత క్రియాశీలంగా తయారైంది. ఇటీవలికాలంలో శిలాద్రవం బయటికొచ్చే అవకాశాలు ఎక్కువయ్యాయి. భూమి కంపిస్తోంది. అగ్నిపర్వతం తాజా స్థితిని తెల్సుకునేందుకు మేం సమీప ప్రాంతం దాకా కేబుల్ వ్యవస్థ ద్వారా భూకంప తీవ్రతలను కనిపెట్టే ఏర్పాట్లుచేశాం" అని ఆయన చెప్పారు. " అగ్నిపర్వతం బద్దలయ్యే ముందు భూమి వందల సార్లు కంపిస్తుంది. ఇక అగ్నిపర్వతం బద్దలైన సందర్భాల్లో వేల సార్లు కంపిస్తుంది. 2015 ఏప్రిల్‌లో చివరిసారిగా అగ్నిపర్వతం బద్దలైంది. అప్పుడు విపరీతంగా శిలాద్రవం బయటకు ఎగజిమ్మింది. అప్పుడు 24 గంటల వ్యవధిలో ఈ ప్రాంతంలో 10,000 చిన్నపాటి భూకంపాలు వచ్చాయి. ఈసారి కూడా అదే స్థాయిలో భూమి కంపించే వీలుంది" అని 'యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ స్కూల్ ఆఫ్ ఓషనోగ్రఫీ'లో మెరైన్ జియోఫిజిసిస్ట్, ప్రొఫెసర్ విలియం విల్‌కుక్ స్పష్టంచేశారు. జీవవైవిధ్యానికి బాసట అగ్నిపర్వతం బద్దలైనప్పుడు భారీ స్థాయిలో శిలాద్రవం మహాసముద్రజలాల్లో కలిసిపోతుంది. ఈ శిలాద్రవంలో ఎన్నో రకాల మూలకాలు ద్రవరూపంలో ఉంటాయి. ఇవన్నీ సముద్రజలాల్లో సమ్మిళితమై అక్కడి సూక్ష్మజీవులకు ఆహారంగా మారతాయి. ఈ సూక్ష్మజీవులపై ఆధారపడిన చిన్న జలచరాలు, వాటిని ఆహారం తీసుకునే చేపలు.. ఇలా ఆహార చక్రం సదా సవ్యంగా కొనసాగేందుకు అగ్నిపర్వతం పరోక్షంగా సాయపడుతోంది. అత్యంత వేడితో సెగలు కక్కే మాగ్మా సముద్ర ఉపరితలానికి ఎగసిపడగానే అక్కడ జీవులు కొన్ని చనిపోయినా తర్వాత మాత్రం అక్కడ జీవరాశి పెరుగుదలకు దోహదపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సముద్రంలో జీవం మనుగడకు అగ్నిపర్వతాలు సైతం తమ వంతు సాయం చేస్తున్నాయని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లో మెరైన్ జియోలజీ, జియోఫిజిక్స్ విభాగ ప్రొఫెసర్ డెబీ కెల్లీ వ్యాఖ్యానించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లకు కారణాలు ఇవే..

**పాత వైరింగ్.. సామర్థ్యానికి మించి ఎలక్ట్రిక్ పరికరాలు**

**ఒకే సాకెట్ నుంచి రెండు మూడు ఏసీలకు కనెక్షన్లు**

**ఓవర్ లోడు కారణంగా తలెత్తుతున్న షార్ట్ సర్క్యూట్‌లు**

**మొన్న అఫ్జల్‌గంజ్‌లోని మూడంతస్తుల రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో..**

**గుల్జార్‌హౌస్, మైలార్‌దేవ్‌పల్లి నివాస భవనాల్లో అగ్ని ప్రమాదాలు**



నిర్దేశిత లోడు కంటే ఎక్కువ కరెంట్‌ను వినియోగించడం.. ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంతర్గత కేబుళ్లను ఇప్పటికీ మార్చక పోవడం.. కేబుల్ సామర్థ్యానికి మించి ఎలక్ట్రికల్ పరికరాలు వాడటం.. వైర్ల మధ్య జాయింట్లు ఎక్కువగా ఉండటం.. సరఫరాలో హెచ్చుతగ్గుల సమస్య తలెత్తుతుండటం.. ఏసీలు, కూలర్లు, రిఫ్రిజిరేటర్లు, గీజర్లు, వాషింగ్ మెషీన్లు, మిక్సీలు, ఒవెన్‌లు, ఐరన్ బాక్సులు, కంప్యూటర్లు, టీవీలు, ఫ్యాన్లు, లైట్లు రోజంతా ఆన్‌లోనే ఉంచడం.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు సంభవించడానికి ఇవే కారణాలు. వీటివల్లనే కేబుళ్లు హీటెక్కి, మీటర్, జాయింట్ల వద్ద నిప్పు రవ్వలు (స్పార్క్‌లు) చెలరేగుతున్నాయి. ఇలా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ల ఫలితంగా మాల్స్, దుకాణాలు, ఇళ్లలో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. పెద్దయెత్తున ఆస్తి నష్టం జరుగుతోంది. కొన్ని ఘటనల్లో అగ్నికీలల్లో చిక్కు కోవడం, పొగతో ఊపిరాడకపోవడం లాంటి కారణాలతో పలువురు ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. హైదరాబాద్‌లో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు లైన్లు, వైర్లు, ప్లగ్ లు, ఎంసీబీలు, ఎర్త్‌రాడ్‌ల పని తీరును పరిశీలించి, దెబ్బతిన్న కేబుళ్లను గుర్తించి, వాటి స్థానంలో కొత్తవి అమర్చుకోవాల్సి ఉన్నా వాణిజ్య, గృహ వినియోగదా రులు పట్టించుకోవడం లేదు. పాతబస్తీలోని పురాతన భవనాల్లోనే కాకుండా, కొత్తగా సీఈఐజీ అనుమతి పొందిన హైరైజ్ భవనాల్లోనూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

### పాతబస్తీ అయినా.. కొత్త హైరైజ్‌లైనా

పాతబస్తీలో ఏళ్ల క్రితం నిర్మించిన భవనాల్లోనే కాదు గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్, నార్సింగి, మణికొండ, నానక్‌రాంగూడల్లో కొత్తగా నిర్మించే హైరైజ్ బిల్డింగ్స్‌లోనూ విద్యుత్ లైన్లు సరిగా ఉండటం లేదు. భవిష్యత్తు అవసరాల మేరకు లోడు ఎంపిక మొదలు..లైన్ల ఏర్పాటు వరకు అన్నీ లోపభూయిష్టంగానే ఉంటున్నాయి. భవన నిర్మాణ సమయంలో ఉన్న ఆలోచనకు, అవసరాలకు భిన్నంగా ఆ తర్వాత ఇంట్లోకి అనేక విద్యుత్ పరికరాలు వచ్చి చేరుతున్నాయి. వాణిజ్య భవనాల్లో తక్కువ సామర్థ్యంతో లైన్లు, కేబుళ్లు వేయడం జరుగుతోంది. నిర్మాణ ఖర్చులు తగ్గించుకునే క్రమంలో కనీస అనుభవం, అర్హత లేని ప్రైవేటు విద్యుత్ కాంట్రాక్టర్లతో విద్యుత్ పనులు చేయిస్తున్నారు. వీరు భవిష్యత్తు అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం తాత్కాలిక అవసరం కోసం లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. నాసిరకం కేబుళ్లు, ఏబీ స్విచ్‌లు, ఎంసీబీలు వాడుతున్నారు. కంటికి కన్పించే ప్లగ్‌లు, స్విచ్ బోర్డులు, లైట్లు మినహా గోడలు, స్లాబులో వాడే వైర్లు నాసిరకంగా ఉంటున్నాయి. సరైన ఎర్తింగ్ ఉండటం లేదు. మరోవైపు ఒకే ప్లగ్/వైరు నుంచి మల్టిపుల్ కనెక్షన్లు ఇస్తున్నారు. ఒకే సాకెట్ నుంచి ఒకటికి మించిన ఏసీ కనెక్షన్లు ఉంటున్నాయి. ఇలా సామర్థ్యానికి మించి ఏసీలు, వాషింగ్ మెషీన్లు, గీజర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు విద్యుత్ ఎక్కువగా వినియోగించడం వల్ల బలహీనంగా ఉన్న కేబుళ్లు తట్టుకోలేకపోతున్నాయి. కేబుళ్ల జాయింట్ల వద్ద స్పార్క్‌లు చెలరేగుతున్నాయి.

### పేలుతున్న ఏసీ కంప్రెషర్లు

ఒకప్పుడు ధనవంతుల ఇళ్లల్లో మాత్రమే కన్పించే ఏసీలు, కూలర్లు, వాషింగ్ మెషీన్లు, గీజర్లు.. ప్రస్తుతం సాధారణ మధ్య తరగతి ప్రజల ఇళ్లలోనూ దర్శనమిస్తున్నాయి. మారుతున్న జీవనశైలి ఇందుకు దోహదపడుతోంది. ప్రతిఒక్కరూ సౌకర్యాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకు తగినట్టుగా తయారీ కంపెనీలతో పాటు పలు బ్యాంకులు జీరో వడ్డీ రుణాలు ఇస్తున్నాయి. వాయిదా పద్ధతుల్లో చెల్లించే అవకాశం కల్పిస్తున్నాయి. దీంతో సాధారణ ప్రజలు కూడా విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలను కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని చాలాచోట్ల 60 నుంచి 100 గజాల స్థలంలోనూ ఐదారు అంతస్తుల్లో భవనాలు నిర్మిస్తున్నారు. కొందరు కింద షాపులను ఏర్పాటు చేసి, పైన నివాసానికి వీలుగా చిన్న చిన్న గదులను నిర్మిస్తున్నారు. నివాసితులు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు ఏసీలూ వినియోగిస్తున్నారు. ఒక ఇంట్లోనే రెండు, మూడు ఏసీలు ఉంటున్నాయి. అయితే ఇరుకు గదుల్లో గాలి, వెలుతురు కూడా సరిగా ఉండటం లేదు. వైరింగ్ సరిగా లేకపోవడం, సామర్థ్యానికి మించి కరెంటు వాడటం, మండే ఎండల్లో రోజంతా ఏసీలు ఆన్‌లో ఉంటుండటం వల్ల కంప్రెషర్లు పేలిపోతున్నాయి.

### బయటకు రాలేక, మంటల్లో చిక్కుకుని..

కిటికీ, డోర్ కర్టెన్లు, పరుపులు, దుస్తువులకు నిప్పు అంటుకుని వేగంగా మంటలు వ్యాపిస్తున్నాయి. ఆ సమయంలో బయటికి వెళ్లేందుకు ఇరుకైన దారి ఉండటం, తలుపులకు తాళాలు వేసి ఉండటం, ఇతరత్రా కారణాలతో బయటకు వెళ్లలేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. మొన్న అఫ్జల్‌గంజ్‌లోని మూడంతస్తుల భవనం, తాజాగా చార్మినార్ సమీపంలోని గుల్జార్‌హౌస్, మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన అగ్ని ప్రమాదాలకు ఇలాంటి పరిస్థితులే కారణమని స్పష్టమవుతోంది.

### ఇలా చేస్తే సేఫ్...

బీఐఎస్ ప్రమాణాలతో తయారు చేసిన ఎలక్ట్రిక్ ఉపకరణాలనే భవనాల్లో ఉపయోగించాలి. విద్యుత్ మరమ్మతులు క్వాలిఫైడ్ ఎలక్ట్రీషియన్‌తో మాత్రమే చేయించాలి. అతుకుల తీగలు, లూజ్ వైరింగ్ ప్రమాదకరం. విద్యుత్ ద్వారా నడిచే రిఫ్రిజిరేటర్, ఓవెన్లను గాలి, వెలుతురు బాగా వచ్చే చోట ఉంచాలి. అధిక ఓల్టేజీ ఉన్న ఉపకరణాలకు ఎర్తింగ్ ఉన్న 3 పిన్ సాకెట్లను వాడాలి. ల్యాప్‌టాప్, మొబైల్ చార్జింగ్ బెడ్ దగ్గర పెట్టకూడదు. విద్యుత్ పరికరాలకు నిప్పు అంటుకుంటే నీళ్లతో ఆర్పవద్దు. దీని వల్ల కరెంట్ షాక్ తగిలి ప్రాణాపాయం కలగొచ్చు. వెంటనే విద్యుత్‌ను ఆఫ్‌చేసి, పొడి ఇసుకతో లేదా కార్బన్ డయాక్సైడ్ ఎక్స్టింగ్విషర్‌తో మంటలను ఆర్పాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com